PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 91 | విజయవాడ, బుధవారం 01 నవంబర్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 01 November 2023 | Rs

30 వరకూ ఇంటర్ పరీక్ష ఫీజుకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్చి 2024లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామ్ ఫీజు షెడ్యూల్ విడుదలైంది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు ఎలాంటి జరిమానా లేకుండా నవంబరు ఒకటో తేదీ నుంచి 30 వరకు రూ.550 ఫీజు చెల్లించొచ్చని తెలిపింది. రూ.వెయ్యి జరిమానాతో డిసెంబరు 16లోపు చెల్లించాలని పేర్కొంది.

వైభవంగా 'పైడితల్లమ్మ' సిరిమానోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి బొత్స

లోపలి పేజీలో..

ప్రతిపక్ష నేతలపై నిఘా..!

సీతారాం ఏచూరితో పాటు పలువురి ఫోన్లు హ్యాక్

నేతలను అలెర్ట్ చేసిన యాపిల్ సంస్థ

ఈ వ్యవహారంపై మండిపడ్డ ప్రతిపక్షాలు

ప్రధానికి ఏచూరి లేఖ

నా ఫోన్ కూడా తీసుకోండి: రాహుల్ గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్ష నేతలపై మోడీ సర్కార్ నిఘా పెట్టి మరోసారి అడ్డంగా దొరికిపోయింది. కేంద్ర ప్రభుత్వం నీతిమాలిన చర్యకు పాల్పడుతోందంటూ ప్రతిపక్ష నేతలు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాపిల్ మొబైల్ సంస్థ నుంచి అలర్ట్ మేసేజ్ లు రావడంతో ఈ నిఘా వ్యవహారం బయటపడింది. "ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేసే హ్యాకర్లు మీ ఐ ఫోన్‌ను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, మీ ఫోన్‌లోని సున్నితమైన సమాచారంతోపాటు, కమ్యూనికేషన్స్, కెమెరా, మైక్రోఫోన్‌లను వారు హ్యాక్ చేసే అవకాశం ఉంది" అనేది ఆ మెసేజ్ సారాంశం. మెసేజ్‌లు వచ్చిన వారిలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీలు కె.సి. వేణుగోపాల్, శశిథరూర్, కాంగ్రెస్ నేత, ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం టి.ఎస్. సింగ్‌డియో, కాంగ్రెస్ ఎంపి, టీపీసీసీ అధ్యక్షుడు ఎ. రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నేత, తెలంగాణ మంత్రి కె.టి. రామారావు, శివసేన నేత ప్రియాంక చతుర్వేది, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, .తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా, కాంగ్రెస్ నేత చెందిన పవన్ ఖేరా, సుప్రియా శ్రీనాటే (కాంగ్రెస్ అధికార ప్రతినిధి), ది వైర్ వ్యవస్థాపక ఎడిటర్ సిద్ధార్థ వరదరాజన్, డక్కన్ క్రానికల్ రెసిడెంట్ ఎడిటర్ శ్రీరామ్ కర్రి, జర్నలిస్టు రవి నాయర్, ఆనంద్ మంగ్నాలే (ప్రాంతీయ సంపాదకుడు, ఓసీసీఆర్పీ), సమీర్ సరన్ (ప్రెసిడెంట్, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్), రేవతి (స్వతంత్ర జర్నలిస్టు), కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కార్యాలయంలో పనిచేసే అనేక మంది ఉన్నారు. వారు తమ ఐ ఫోన్‌లకు వచ్చిన అలర్ట్ మెసేజ్‌లను స్క్రీన్ షాట్ తీసి ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. హెూంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయాలను ట్యాగ్ చేశారు.

ప్రభుత్వమే ముద్దాయి : సీతారాం ఏచూరి

ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి లేఖ రాశారు. తన ఫోన్‌పై ప్రభుత్వ స్పాన్సర్డ్ నిఘా గురించి ఆపిల్ పంపిన అలెర్ట్ మెసేజ్‌ను ఆ లేఖలో ఆయన ఉటంకించారు. " ఆపిల్ ఐడీతో అనుసంధానించబడిన మీ ఐఫోన్‌ని ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లు లక్ష్యంగా చేసుకుంటున్నారని యాపిల్ దృఢంగా విశ్వసిస్తోంది" అని సోమవారం రాత్రి అందిన అలర్ట్ మెసేజ్‌లో ఉంది.. . "ఇది భారత రాజ్యాంగం పౌరులందరికీ హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛను పూర్తిగా ఉల్లంఘించడమే. ఈ నిఘా ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని పేర్కొన్నారు. "నా కార్యకలాపాలు తెరిచిన పుస్తకం

మిగతా 5లో

బాబుకు బెయిల్

వైద్యం కోసం 4 వారాలకు షరతులతో అనుమతి

- జైలు నుండి విడుదల
- కార్యకర్తల ఘన స్వాగతం
- రాజమహేంద్రవరం నుండి అమరావతికి రోడ్డుమార్గంలో ప్రయాణం
- మద్యంకేసులో 28 వరకు అరెస్ట్ చేయం : సిఐడి

ప్రజాశక్తి-యంత్రాంగం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నాలుగు వారాల పాటు షరతులతో కూడిన బెయిల్‌ను ఇస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు మంగళవారం తీర్పు ఇచ్చారు. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి సాయంత్రం ఆయన విడుదలయ్యారు. 52 రోజులు జైల్లో ఉండి బయటకు వచ్చిన చంద్రబాబుకు ఆయన కుటుంబ సభ్యులు లోకేష్, బ్రహ్మణీ, బాలకృష్ణలతో పాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఇతర నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు స్వాగతం పలికారు. కార్యకర్తల నుద్దేశించి కొద్దిసేపు మాట్లాడిన అనంతరం చంద్రబాబు రాజమహేంద్రవరం నుండి అమరావతికి రోడ్డుమార్గంలో ప్రయాణమైనారు. అంతకుముందు చంద్రబాబు అనారోగ్య పరిస్థితులను దష్టిలో పెట్టుకుని మధ్యంతర బెయిల్‌ను షరతులతో మంజూరు చేస్తున్నట్లు న్యాయమూర్తి ఉత్వర్వుల్లో ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 27వ తేది వరకు బెయిల్ అమలులో ఉంటుందని, 28వ తేది లొంగిపోవాలని పేర్కొన్నారు. ప్రధాన బెయిల్ పిటిషన్‌పై 10వ తేదీన విచారణ చేస్తామని వెల్లడించారు. చంద్రబాబు సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని, కాబట్టి ఆయన వెంట ఇద్దరు సిఐడి డిఎస్‌పిలు ఉండేందుకు అనుమతించాలంటూ సిఐడి చేసిన అభ్యర్థనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. బెయిల్ గడువు ముగిసే 28 వ తేది వరకు మద్యం కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయబోమని ధర్మాసనానికి సిఐడి తెలిపింది.

షరతులివి...

బెయిల్ ఉత్తర్వుల్లో ఐదు షరతులను పేర్కొన్న ధర్మాసనం, సిఐడి దాఖలు చేసిన మెమోను పరిశీలించిన అనంతరం మరికొన్ని షరతులను చేర్చింది. తొలుత పేర్కొన్న షరతుల ప్రకారం కేసు విచారణ చేస్తున్న విజయవాడ ఎసిబి కోర్టులో లక్ష రూపాయల విలువైన రెండు పూచీకత్తులను సమర్పించాలి. నచ్చిన ఆస్పత్రిలో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోవచ్చు. సరెండర్ అయ్యే సమయంలో చికిత్సతో పాటు ఆస్పత్రి వివరాలను జైలు సూపరింటెడెంట్‌కు సీల్డ్ కవర్‌లో సమర్పించాలి. ఆ కవర్‌ను జైలు సూపరింటెండెంట్ ఏసీబీ కోర్టుకు నివేదించాలి. పిటిషనర్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కేసు విచారణను ప్రభావితం చేసే ఎటువంటి పనులను చేయకూడదు. నవంబర్ 28వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎదుట లొంగిపోవాలని 16 పేజీల ఉత్తర్వుల్లో హైకోర్టు పేర్కొంది. మరికొన్ని షరతులు చేర్చాలంటూ

మిగతా 2లో

జైలు నుంచి విడుదల అనంతరం అభివాదం చేస్తున్న చంద్రబాబు

మీ అభిమానాన్ని మరిచిపోలేను : చంద్రబాబు

'52 రోజులుగా నాకోసం మీరు రోడ్లమీదకు వచ్చారు. ఆందోళనలు చేయడమే కాకుండా నేను చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచ వ్యాప్తంగా స్పందించారు. నా జీవితం ధన్యమైంది. ఇటువంటి అనుభూతి ఏ రాజకీయ నాయకుడికి రాదు. మీ అభిమానాన్ని మరచిపోలేను' అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. బెయిల్‌పై జెయిల్ నుండి బయటకు వచ్చిన తరువాత పెద్ద సంఖ్యలో తరలివచ్చిన టిడిపి కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తనకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు,. ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఏ తప్పూ చేయలేదని, తప్పులను కూడా చేయనివ్వనని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కుప్పం వరకూ సైకిల్ యాత్ర చేసి అభిమానం చాటారన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైతం తనకు మద్దతు తెలపడాన్ని మరువలేనని చెప్పారు. సంఘీభావం తెలిపిన రాజకీయ పార్టీలకూ ఆయన ధన్యవాదాలు తెలిపారు. పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని చంద్రబాబు అన్నారు. అనంతరం రాజమహేంద్రవరంలోని క్యాంపు ఆఫీసుకు వెళ్లారు. అక్కడి నుంచి అమరావతికి బయలుదేరారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రులు కెఎస్ జవహర్, పీతల సుజాత, టిడిపి రాష్ట్ర నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరాం, వర్ల రామయ్య, పయ్యావుల కేశవ్ తదితరులు ఉన్నారు. బెయిల్ మంజూరు కావడంతో ఉదయం నుంచే టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నగరంలోని లోకేష్ క్యాంపు కార్యాలయంతోపాటు జిల్లాలో పలుచోట్ల బాణసంచా కాల్చుతూ, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు.. సెంట్రల్ జైలు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో సెంట్రల్ జైలుకు తరలి వచ్చిన టిడిపి శ్రేణులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అయినప్పటికీ పోలీసుల ఆంక్షలను దాటుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సెంట్రల్ జైలు వద్దకు చేరుకున్నారు. టిడిపి జెండాలు చేతబూని చంద్రబాబుకు జేజేలు పలికారు.

కమ్యూనిస్టులతోనే అభివృద్ధి

- అధికారం కోసమే వైసిపి, టిడిపి యాత్రలు
- పాచిపోయిన లడ్డూ ఇప్పుడు పవన్‌కు తియ్యగా అనిపిస్తోందా?
- అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, విఒఎలకు సచివాలయ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలి
- ప్రజారక్షణ భేరిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సీతానగరం మండలం చినబోగిలి సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

కమ్యూనిస్టులతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, విఒఎలకు సచివాలయ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వైసిపి చేపడుతున్న సామాజిక సాధికార యాత్ర, టిడిపి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర కేవలం అధికారం కోసం ఆడుతున్న నాటకాలేనని విమర్శించారు. ఈ పార్టీలు అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయాయన్నారు. ఈ రెండూ పార్టీలతోపాటు జనసేన పార్టీ కూడా రాష్ట్రానికి మోసం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఊడిగం చేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల మోసాలను బయటపెట్టి, ప్రజలకు రక్షణగా నిలిచేందుకే సిపిఎం ఆధ్వర్యాన ప్రజా రక్షణభేరి యాత్ర నిర్వహిస్తున్నామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో సాగుతున్న ఈ బస్సుయాత్ర రెండో రోజు మంగళవారం పార్వతీపురంలో ప్రారంభమై సీతానగరం మండలం చినబోగిలి, మక్కువ, సాలూరు మీదుగా మెంటాడ మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో శ్రీనివాసరావు మాట్లాడారు. మతం, కులం పేరుతో దేశ సమగ్రతను దెబ్బ తీయాలని బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. అదానీ బొగ్గును అధిక ధరకు కొనుగోలు చేయడం వల్లనే విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడుతోందన్నారు. ఎపికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంటే సిఎం జగన్, ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించకపోగా ప్రధాని మోడీ భజనలో నిమగ్నమయ్యారని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను విక్రయించేందుకు

మిగతా 5లో

పెరిగిన విత్త లోటు

- ప్రథమార్థంలో రూ.7.02 లక్షల కోట్లకు చేరిక

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో కేంద్ర ప్రభుత్వ విత్త లోటు 7.02 లక్షల కోట్లకు చేరింది. దీంతో మొత్తం ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యంలో 39.3 శాతానికి చేరినట్లయ్యింది. గతేడాది ఇదే కాలంలో 37.3 శాతంతో పోల్చితే స్వల్పంగా లోటు పెరిగింది. ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ.. చేసే వ్యయాల మధ్య అంతరమే విత్త లోటు. కాగా.. 2023 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ ముగింపు నాటికి ఇది రూ.7.02 లక్షల కోట్లుగా నమోదయ్యిందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సిజిఎ) గణంకాల్లో వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2023-24 జిడిపిలో 6.4 శాతంతో రూ.17.87 లక్షల కోట్ల విత్త లోటు చోటు చేసుకోవచ్చని కేంద్రం బడ్జెట్‌లో అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాదిలోనూ 6.4 శాతంగా చోటు చేసుకుంది. సెప్టెంబర్ ముగింపు నాటికి పన్ను రెవెన్యూ ప్రస్తుత వార్షిక టార్గెట్‌లో రూ.11.60 లక్షల కోట్లు లేదా 49.8 శాతాన్ని చేరింది. గతేడాది ఇదే సమయంలో బడ్జెట్ అంచనాల్లో 52 శాతాన్ని చేరింది. బడ్జెట్ అంచనాలతో పోల్చితే క్రితం ప్రథమార్థంలో కేంద్రం మొత్తం వ్యయం 21.19 లక్షల కోట్లు లేదా 47.1 శాతంగా నమోదయ్యింది.

రుషికొండ భవనాల్లోనే...

- సిఎం క్యాంపు కార్యాలయంపై కమిటీ నివేదిక
- త్వరగా చర్యలు తీసుకోండి : జగన్ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం క్యాంపు కార్యాలయాన్ని విశాఖపట్నంలోని రుషికొండ పర్యాటక భవనాల్లోనే ఏర్పాటు చేయాలని ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికను కమిటీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మంగళవారం సాయంత్రం అందచేసింది.

ఈ సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిఎం మాట్లాడుతూ కమిటీ సిఫార్సుల మేరకు అవసరమైన చర్యలను సాధ్యమైనంత త్వరగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికోసం ఆ ప్రాంతంలో తరచు పర్యటనలు చేసి, సమీక్షలు నిర్వహించడానికి వీలుగా సిఎం క్యాంపు కార్యాలయంతో పాటు, ఉన్నతాధికారులు కూడా క్యాంపు కార్యాలయాలను విశాఖలో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం వసతుల నిర్ధారణ కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

ఐదు చోట్ల పరిశీలించి...

ఐదు చోట్ల పరిశీలించిన అనంతరం సిఎం క్యాంపు కార్యాలయానికి రుషికొండ పర్యాటక భవనాలే సరైనవని గుర్తించినట్లు కమిటీ తెలిపింది.సిఎం క్యాంపు కార్యాలయం, వసతి, అధికారుల సమావేశాల కోసం సరిపడా గదులు, భద్రతా సిబ్బంది ఉండేందుకు సదుపాయాలు, భద్రతాంశాలు, ట్రాఫిక్ సమస్యలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ పేర్కొంది.

వసతులు ఇలా

రిషికొండలోని సిఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయదలుచుకున్న భవనాల్లో ఒకటైన విజయనగర బ్లాకులో ప్రెసిడెన్షియల్ సూట్, సూట్ రూములు, బాంక్వెట్ హాల్ ఉంది. కళింగ బ్లాకులో బాంక్వెట్ హాల్, సూట్ రూములు, డీలక్స్ సూట్లు, ప్రెసిడెన్షియల్ సూట్ రూములు ఉన్నాయి. చోళ బ్లాకులో కాన్ఫరెన్స్ హాలు, పల్లవ బ్లాకులో సూట్ రూములు, కాన్ఫరెన్స్ హాలు నిర్మించారు. గజపతి బ్లాకులో రెసిడెన్షియల్ లాంజ్, బిజినెస్ సెంటర్, వేంగి బ్లాకులో ప్రైవేటు సూటు రూములు ఉన్నాయి. ఈస్ట్రన్‌గంగా బ్లాకులో 225 మందికి సరిపోయే రెస్టారెంటు, కిచెన్, 30 వాహనాలు పార్కింగు చేసుకునే సదుపాయం కల్పించారు. రుషికొండ ప్రాంతంలో 17.965 ఎకరాల్లో నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో 9.88 ఎకరాల్లో నిర్మాణాలు చేశారు.

విద్వేషం వెళ్లగక్కిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు

తిరువనంతపురం : కేరళలో బాంబు దాడులకు పాల్పడిన వారికి హమాస్‌తో సన్నిహిత సంబంధాలున్నాయంటూ విద్వేష వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు నమోదైంది. సమాజంలోని భిన్న వర్గాల మధ్య మత విద్వేషాన్ని పెంపొందిస్తూ, సామరస్యతను విచ్ఛిన్నం చేస్తున్నందుకు ఈ కేసు నమోదు చేసినట్లు కేరళ సైబర్‌సెల్ పోలీసులు తెలిపారు. ఐపిసిలోని సెక్షన్ 153 (ఎ) (మతం, వర్ణం, నివాసం, పుట్టిన స్థలం ప్రాతిపదికన భిన్న గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంచి పోషించడం), కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120 (0)(ప్రజా వ్యవస్థ ఉల్లంఘన)కింద కేంద్ర మంత్రిపై అభియోగాలు మోపారు. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్, రాహుల్ గాంధీ కుమ్మక్కయ్యారని కేంద్ర మంత్రి ఆరోపించారు. ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ అనుసరించే మైనారిటీ బుజ్జగింపు ధోరణే కేరళ రాష్ట్ర ఇబ్బందులకు కారణమంటూ మరోసారి విషం గక్కారు. కోచిలోని కలామస్సెరి మీటింగ్ హాల్‌లో ఇటీవల బాంబు దాడి జరగ్గా, తానే బాంబు పెట్టినట్టు జెహోవా విట్నెసెస్ అనుచరుడు డొమినిక్ మార్టిన్ అంగీకరించారు. ఈ ఘటనను ముస్లిములకు ఆపాదిస్తూ, ఇజ్రాయిల్‌పై హమస్ దాడితో ఈ బాంబు పేలుడును సమానం చేస్తూ కేంద్ర మంత్రి ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే.

అనిల్ ఆంటోనిపై మరో కేసు

మరో ఘటనలో వివిధ వర్గాల మధ్య మత విద్వేషాన్ని రగులుస్తున్నారంటూ కాంగ్రెస్ నేత ఎకె ఆంటోనీ కుమారుడు, బిజెపి నేత అనిల్ ఆంటోనీపై కేసు నమోదైంది. కాసర్‌గోడ్ సైబర్ పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. పాసింజర్ బస్సును దిగ్బంధించిన కొంతమంది విద్యార్థుల చిత్రాలను మత విద్వేష ప్రచారానికి అనిల్ ఉపయోగించారు. హిజాబ్ ధరించకుండా ఉత్తర కేరళలో ఏ మహిళ కూడా ప్రయాణించడానికి అనుమతించలేదంటూ ఆ విజువల్స్‌కు శీర్షికను జతపరిచారు.

కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు జారీ చేసింది. నవంబరు 2న తమ ఎదుట హాజరు కావాలని పేర్కొంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 (ప్రస్తుతం రద్దైంది) రూపకల్పన, అమలులో పలు అవకతవకలకు పాల్పడినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ ఆరోపణలపై నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల కింద కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఇడి తెలిపింది. దీనికి సంబంధించి కేజ్రీవాల్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. ఈ కేసుకు సంబంధించి సిబిఐ ఈ ఏడాది ఏప్రిల్ 16న సుమారు తొమ్మిది గంటలపాటు ప్రశ్నించి కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని రికార్డు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సిబిఐ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, 'డర్టీ పాలిటిక్స్' ఫలితమే ఈ ఆరోపణలని కేజ్రీవాల్ మీడియాతో అన్నారు. ఇదే కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లు జైలులో ఉన్నారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తాం

- సిపిఎం ప్రతినిధి బృందానికి కేంద్ర మంత్రి అర్జున్ హామీ
- పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల సానుకూల స్పందన
- ఆదివాసీ చట్టాలు అమలులో లోపాలు నిజమేనన్న మంత్రి

మంత్రిని అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం ప్రతినిధులు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిశీలనకు డిసెంబర్లో స్వయంగా ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి చట్టాలను అమలు జరపడానికి కావాల్సిన అన్ని చర్యలూ తీసుకుంటానని కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అర్జున్‌ముండా సిపిఎం ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించేందుకు సిపిఎం ప్రతినిధి బృందం మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడంతోపాటు అంశాలవారీ చర్చించారు. ఈ బృందంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, ఆర్ అరుణ్‌కుమార్, సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి బి కిరణ్, ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు డి రమేష్, ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు. వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను ప్రతినిధివర్గం మంత్రికి వివరించారు. అనంతరం చర్చల వివరాలను మీడియా సమావేశంలో బి వెంకట్ వివరించారు. ప్రాజెక్టు నిర్మాణమంటే కాంట్రాక్టర్లకు, ధనికులకు డబ్బులు ఇవ్వడంగా తయారైందని, నిర్వాసితుల హక్కులు చట్టాలన్నీ పోలవరం ప్రాజెక్టు విషయంలో పూర్తిగా తుంగలో తొక్కారని తెలిపారు. లక్ష కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వకుండానే గిరిజనులను నీటిలో ముంచి ప్రాజెక్టు నిర్మాణం సాగిస్తున్నారని మంత్రికి వివరించినట్లు తెలిపారు. 2022లో వచ్చిన వరదల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో రూపొందించిన తప్పుడు కాంటూరు లెక్కలు పున:పరిశీలించాలని కోరామన్నారు. 2013 భూసేకరణ చట్టం, అటవీ హక్కుల చట్టం, 5వ షెడ్యూలులో ఉన్న గిరిజన హక్కులు అమలు కావడం లేదనే విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చినట్లు వివరించారు. అటవీ భూములకు నష్టపరిహారం ఇవ్వడం లేదని నిర్వాసితులు

మిగతా 5లో

కమిటీ నివేదిక పరిశీలించి నిర్ణయం తీసుకోండి

- రుషికొండ నిర్మాణాలపై ఎంఒఇఎఫ్‌కు హైకోర్టు ఆదేశం

లోపలి పేజీలో..

సీనియర్ ఐపిఎస్ అనురాధ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

సీనియర్ ఐపిఎస్ అధికారి డైరెక్టర్ జనరల్ ఎఆర్ అనురాధ ఉద్యోగ విరమణ చేశారు. రాష్ట్రంలో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన ఎఆర్ అనురాధను ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఐపిఎస్ అధికారి సురేంద్రబాబుతో కలిసి మంగళవారం డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి వారి సేవలను కొనియాడారు. అనంతరం ఘనంగా సత్కరించారు. మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుతోపాటు పలువురు డిజిలు, ఐజిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కాల్‌డేటా పిటిషన్ కొట్టివేత

- ఎసిబి కోర్టు తీర్పు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సందర్భంగా సిఐడి అధికారులు ఎవరెవరుతో మాట్లాడారో కాల్‌డేటా రికార్డు ఇవ్వాలని వేసిన పిటిషన్‌ను మంగళవారం ఎసిబి కోర్టు కొట్టేసింది. చంద్రబాబు తరపున న్యాయవాదులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ఇరువైపులా వాదనలు విన్న ఎసిబి కోర్టు ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని కొట్టేస్తూ తీర్పు ఇచ్చారు.

కరువు మండలాల్లో సిఎం పర్యటించాలి

- ముఖ్యమంత్రికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 18 జిల్లాల్లో కరువు నెలకొందని, సిఎం, మంత్రులు ఆయా మండలాల్లో పర్యటించి సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. 18 జిల్లాల్లో 440 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, దాదాపు 40 మండలాలకు పైగా తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. మొత్తం ఖరీఫ్ సీజన్‌లో 29.8 శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. అక్టోబరు పూర్తవుతున్నా ఎండల తీవ్రత తగ్గలేదని పేర్కొన్నారు. రాయలసీమ వ్యాప్తంగా సాధారణం కంటే 90 శాతం తక్కువ వర్షాలు పడ్డాయన్నారు. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో సైతం సాగునీరందక వరి పైర్లు ఎండిపోయాయని వివరించారు. ఇప్పటికైనా సిఎం స్పందించి ఖరీఫ్ కాలంలో రైతులు, కౌలు రైతులు తీసుకున్న అన్ని రకాల అప్పులను రద్దుచేసి, రబీ పంట కాలానికి తిరిగి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం ద్రోహం

- కృష్ణా జలాలపై ట్రిబ్యునల్‌లో రాయలసీమకు తీరని అన్యాయం
- రాష్ట్రాన్ని కేంద్రానికి జగన్ తాకట్టు పెడుతున్నారు : ఎంఎ గఫూర్
- రెండో రోజు నంద్యాల, వైఎస్‌ఆర్ జిల్లాల్లో సాగిన ప్రజా రక్షణభేరి

నంద్యాల బహిరంగసభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, వేదికపై రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ తదితరులు

ప్రజాశక్తి- కర్నూలు, కడప ప్రతినిధులు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్నివిధాల ద్రోహం చేస్తోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ చేపట్టిన ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర రెండో రోజు మంగళవారం నంద్యాల, వైఎస్‌ఆర్ జిల్లాల్లో సాగింది. నందికొట్కూరు, ఆత్మకూరు, నంద్యాల నుంచి వైఎస్‌ఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. ఆ జిల్లాలోని మైదుకూరు మీదుగా బద్వేలుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ కేంద్రాల్లో జరిగిన బహిరంగ సభలో గఫూర్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిపోయిందని తెలిపారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రజాసమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి దేశంలో మతచిచ్చు పెట్టాలని, ఉద్రిక్తతలు రెచ్చగొట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. విభజన హామీలకు అమలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు శిలాఫలాలకే పరిమితం అయిందని తెలిపారు. కృష్ణా జలాలపై ట్రిబ్యునల్లో తీరని అన్యాయం జరిగిందని, బిజెపితో కెసిఆర్ కలిసి మన రాష్ట్రానికి నీళ్ల లేకుండా చేస్తున్నారని, రాయలసీమ ప్రయోజనాలను భంగం కలుగుతున్నా ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కెసి కెనాల్‌కు, తెలుగుగంగకు, గాలేరు-నగరికి నీరు ఎక్కడ నుండి తెస్తారని ప్రశ్నించారు. బటన్ నొక్కడంతోనే సమస్యలకు పరిష్కారం కాదని, జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని, కార్పొరేషన్లకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల్లేక యువత ఇబ్బందులు పడుతోందని తెలిపారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు సిఎం సీటు కోసం కొట్లాడుతున్నారు తప్ప, ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలను వర్తింపజేయకపోవడం శోచనీయమని, రూ.10 వేలతో స్కీం వర్కర్లు ఎలా బతకగలరని ప్రశ్నించారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడే వారికి మద్దతిస్తామన్నారు. నవంబర్ 15న విజయవాడల బహిరంగ సభలో ప్రజా ప్రణాళికను విడుదల చేయనున్నామని, దాన్ని ప్రజలదరించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు బిజెపి అనేక హామీలు ఇచ్చిందని, ఒక్కదాన్ని కూడా నేటికీ నెరవేర్చలేదని అన్నారు. ఎపి అన్యాయం చేస్తోన్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు సమరం చేయకుండా, మోడీ చుట్టూ తిరుగుతూ భజన చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వల్ల విద్య కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణ, కాషాయీకరణ అవుతోందని, ఆ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఆత్మకూరులో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. నంద్యాల జిల్లా బస్సు యాత్రలో సిపిఎం రాష్ట్ర నాయకులు భాస్కరయ్య, శివనాగరాణి, డి.రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, వైఎస్‌ఆర్ జిల్లాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు భాస్కరయ్య, అనిల్‌కుమార్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కమిటీ నివేదిక పరిశీలించి నిర్ణయం తీసుకోండి

- రుషికొండ నిర్మాణాలపై ఎంఒఇఎఫ్‌కు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం రుషికొండపై ఎపి పర్యాటకాభివృద్ధి సంస్థ (ఎపిటిడిసి) నిర్మాణాలకు సంబంధించి నియమించిన నిపుణుల కమిటీ నివేదికను పరిశీలించాలని, ఆ తర్వాత తగిన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ (ఎంఒఇఎఫ్) కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయో లేదో కమిటీ నివేదికలో ఆ విషయం ఉందో లేదో చెప్పాలని కోరింది. పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం ఏవైనా చర్యలు తీసుకోవాలో లేదో అనే అంశాలపై ఎపిటిడిసి వాదనలు వినాలని స్పష్టం చేసింది. నిర్ణయం తీసుకునే ముందు ఉల్లంఘనల ప్రభావం చెప్పాలంది. ఇందుకు మూడు వారాల గడువునిచ్చింది. ఆ నిర్ణయం తీసుకునే వరకు గతంలో చేపట్టిన నిర్మాణాలను మాత్రమే కొనసాగించుకోవచ్చునని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయితో కూడిన ధర్మాసనం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. విశాఖపట్నం జిల్లా, యందాడ గ్రామంలోని సర్వే నెంబరు 19 పరిధిలోని కోస్టల్ రెగ్యులేషన్ జోన్లో చెట్ల నరికివేత, నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం విశాఖపట్నం పట్టణ ప్రాంతాభివృద్ధి సంస్థ (విఎంఆర్‌డి) మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని పేర్కొంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, ఎంపి రఘురామ కృష్ణరాజు వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాఖ్యలపై విచారణను నవంబరు 19కి హైకోర్టు వాయిదా వేసింది.

ఓటర్ల జాబితాపై అప్రమత్తం : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు రూపొందుతున్న ఓటర్ల జాబితా పట్ల అప్రమత్తంగా వుండాలని వైసిపి నేతలకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశించారు. వైసిపికి చెందిన 175 నియోజకవర్గాల నేతలతో తాడేపల్లిలో మంగళవారం ఓటర్ల జాబితాపై వర్కుషాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ఓటర్ల చేర్పులకు సంబంధించి ఇతర అంశాలపై ముఖ్యంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటు కల్పించడం, అనర్హులైన వారిని గుర్తించడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక యంత్రాంగం పనిచేస్తోందన్నారు. ఎటువంటి అనుమానాలున్నా నివృత్తి చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. టిడిపి హయాంలో సేవామిత్ర యాప్ ద్వారా పెద్దయెత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఇప్పుడు వాటన్నిటినీ సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి పినిపె విశ్వరూప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైసిపి నాయకులు తుమ్మల లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద బాధిత కుటుంబాలకు పరిహారం

కలెక్టర్‌తో కలిసి బాధితుడికి చెక్కు అందజేస్తున్న జెడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి- యంత్రాంగం

విజయనగరం జిల్లా కంటకాపల్లి రైలు ప్రమాదంలో గాయపడిన బాధితులకు రూ. 1.2 కోట్ల చెక్కులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అందజేశారు. అనంతరం మీడియాతో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రూ. పది లక్షల పరిహారానికి అర్హతగల వారిలో ముగ్గురు, రూ.ఐదు లక్షల పరిహారానికి పదిమంది, రూ. రెండు లక్షల పరిహారానికి 11 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. మరో 30 లక్షల రూపాయలను వేర్వేరు ఆస్పత్రులలో ఉన్న బాధితులకు అందజేస్తామని తెలిపారు. మృతిచెందిన 13 మందికి వారి కుటుంబ సభ్యుల ఖాతాలలో నేరుగా రూ. 1.30 కోట్లు జమ చేసినట్లు తెలిపారు.

మరో మృతుడి వివరాలు లభ్యం

విజయనగరం జిల్లాలోని కొత్తవలస మండలం అంటకాపల్లి సమీపాన జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన ఓ వ్యక్తి వివరాలు మంగళవారం లభ్యమయ్యాయి. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం ఆగసనూరు గ్రామానికి చెందిన చాకలి తాయప్ప (20)గా గుర్తించారు. మృతుని వద్దనున్న ఆధార్ కార్డు ఆధారంగా తండ్రి చాకలి పాలన్నకు వచ్చిన సమాచారం బట్టి మృతుడిని గుర్తించారు.

బాధితులకు మెరుగైన వైద్యమందించాలి : భువనేశ్వరి

రైలు ప్రమాదంలో గాయపడి విజయనగరం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను టిడిపి అధ్యక్షులు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చంద్రబాబు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆస్పత్రిలోకి వెళ్లేందుకు టిడిపి నాయకులందరూ ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

బాధితులను పరామర్శిస్తున్న భువనేశ్వరి

'ఉక్కు' ఉద్యమం ఆగదు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని ప్రకటన చేసేంతవరకూ పోరాటం ఆగదని, ఎటువంటి త్యాగాలకైనా సిద్ధమేనని పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 992వ రోజుకు చేరాయి. దీక్షలో స్టీల్ ప్లాంట్ సిఒ సిసిపి కార్మికులు కూర్చున్నారు. వీరినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుకు అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఎదురు తిరిగి పోరాడుతున్నామని, కార్మికులు, నిర్వాసితులు ప్రజలందరి మద్దతుతో ఉద్యమం కొనసాగిస్తున్నామని చెప్పారు. ఇన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇంకా సుమారు ఎనిమిది వేల మంది ఉక్కు నిర్వాసితులకు ఇప్పటికీ శాశ్వత ఉపాధి లేదని తెలిపారు. విశాఖ ఉక్కు సెగ దేశవ్యాప్తంగా వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో టి.కనకరాజు, కర్రి బాబూరావు, కె.ఆనంద్‌కుమార్, ఎస్‌కె.మొహిద్దీన్, కె.సుబ్బారావు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగిరాం జ్యూట్ మిల్లును తెరిపించాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం జగిరాంలోని ఎపి ఫైబర్ జ్యూట్ మిల్లును తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. 17 నెలల క్రితం జగిరాంలో జ్యూట్ మిల్లు యాజమాన్యం అక్రమంగా లాకౌట్ ప్రకటించి 1,200 మంది కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేసిందని తెలిపారు. పలు దఫాలు కార్మికులు తమ ఆవేదనను మిల్లు యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ మొండిగా వ్యవహరిస్తూ వచ్చిందని, పరిష్కారం దిశగా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తహశీల్దారు, పార్వతీపురం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వారి సమక్షంలో చర్చలు కోసం పిలిచినా యాజమాన్యం వైపు నుండి ఎటువంటి స్పందనా లేదని తెలిపారు. కార్మికులకు వేరే గత్యంతరం లేక 47 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేశారని, ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర హామీ మేరకు దీక్షలను విరమించారని వివరించారు. హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా.. నేటికీ ఎటువంటి పరిష్కారమూ కాలేదని, కార్మికులు, వారి కుటుంబాలు ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని ఎపి ఫైబర్ జ్యూట్ మిల్లును తెరిపించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సిఎంను కోరారు.

రూ.5 కోట్లు దాటిన పనుల పర్యవేక్షణకు టెండర్ కమిటీ

- మంత్రి కె సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేవాదాయశాఖలో రూ.5 కోట్లకు పైబడిన అభివృద్ధి పనుల పర్యవేక్షణకు రాష్ట్రస్థాయి టెండర్ కమిటీను ఏర్పాటు చేయబోతున్నట్లు దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంట్రాక్టు చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించేందుకు హెడ్ ఆఫీస్‌లో అకౌంట్స్ విభాగం ఏర్పాటుతోపాటు ప్రసాదాల తయారీలోని ప్రధాన పదార్థాల రేట్లను రాష్ట్ర స్థాయిలో నిర్వహించేందుకు రాష్ట్ర స్థాయి టెండర్ కమిటీని నియమిస్తామన్నారు. దేవాదాయశాఖలో ఇంజినీరింగ్ సిబ్బంది కొరత పరిష్కారానికి అవుట్‌సోర్సింగ్‌పై భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో శ్రీవాణి ట్రస్టు ద్వారా దాదాపు రూ.300 కోట్లతో మూడు వేల నూతన ఆలయాల నిర్మాణ పనులు, దాదాపు రూ.500 కోట్లు అంచనా వ్యయంతో పలు ఆలయాల పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలోనూ ఆలయాల వారీ భూముల గుర్తింపు కార్యక్రమం మంచి పురోగతిలో ఉందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 4,07,486 ఎకరాల వ్యవసాయ భూమిని గుర్తించామని, ఇందులో దాదాపు 2,80,712 ఎకరాల భూమి వివరాలను వెబ్‌సైట్లో నమోదు చేశామన్నారు.

యువ కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

అప్పుల బాధ తాళలేక ఓ యువ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రచ్చమల్లపాడు గ్రామానికి చెందిన కాకునూరి శ్రీకాంత్ (30) తనకున్న మూడున్నర ఎకరాల సొంత పొలంతోపాటు మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి పంటలు సాగు చేశారు. మూడేళ్లుగా వ్యవసాయంలో నష్టాలు వస్తుండడంతో రూ.10 లక్షల వరకూ అప్పులయ్యాయి. రుణ దాతల నుంచి వేధింపులు అధికం కావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఇంట్లో ఉరివేసుకున్నారు. కుటుంబ సభ్యులు గమనించి ఆయనను కిందికి దించారు. అప్పటికే శ్రీకాంత్ మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీకాంత్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రాజమండ్రి నుంచి వెళ్తున్న చంద్రబాబుకు దారి పొడవునా నీరాజనాలు పలుకుతున్నా టిడిపి, జనసేన కార్యకర్తలు

బాబుకు బెయిల్

అరెస్టుతో 53 రోజులుగా ఇక్కడ బస చేసిన నన్ను మీ ఇంటికి బిడ్డలా చూసుకున్న రాజమహేంద్రవరం ప్రజల ఆదరణ, ప్రేమ ఎప్పటికీ మరిచి పోలేను' అంటూ తెలిపారు.

ప్రజా సేవకు పునరంకితం కావాలి : పవన్‌కల్యాణ్

చంద్రబాబుకు హైకోర్టులో మధ్యంతర బెయిల్ రావడం సంతోషకరమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో, ఇనుమడించిన ఉత్సాహంతో ప్రజాసేవకు పునరంకితం కావాలని తాను ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. చంద్రబాబు అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని, ఆయన రాక కోసం కోట్లాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

'బాబు'కు బెయిల్ సంతోషం : పురంధేశ్వరి

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడం సంతోషకరమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి మంగళవారం రాత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ.. బాబు కేసు విషయాన్ని తప్పు బట్టడం లేదని, అరెస్టు చేసిన విధానాన్ని మొదటినుంచి ఖండిస్తూనే ఉన్నామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన మద్యం పరిశ్రమలను ప్రస్తుత అధికార పార్టీ వారు సబ్‌లీజ్ తీసుకుని నాసిరకంగా మందు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.

కండీషన్ బెయిల్‌కు సంబరాలు సిగ్గుచేటు : సజ్జల

అవినీతి, అక్రమాల కేసులో అరెస్టు అయి అనారోగ్య సమస్యలతో కండీషన్ బెయిల్‌పై చంద్రబాబు బయటకు వస్తే టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకు కండీషన్ బెయిల్ మాత్రమే ఇచ్చారని, నాలుగు వారాల తర్వాత మళ్లీ జైలుకు వెళ్లాల్సి వుంటుందనే అంశాన్ని టిడిపి తెలుసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు స్కామ్‌లో చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉందని, పెండ్యాల శ్రీనివాస్‌ను విచారిస్తే అన్ని విషయాలూ బయటకు వస్తాయని అన్నారు. మధ్యంతర బెయిల్ రాగానే నిజం గెలిచినట్టా? అని సజ్జల ప్రశ్నించారు. చిన్న వ్యాధిని కూడా పెద్దగా చూపించి.. సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అలిపిరి ఘటన జరిగినప్పుడే చంద్రబాబును ఎవరూ పట్టించుకోలేదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

సిఐడి మెమో దాఖలు చేయడంతో ఉత్తర్వుల జారీ అనంతరం సిఐడి మెమో దాఖలు చేయడంతో మెమోపై విచారణ బుధవారం చేపడతామని, అప్పటి వరకు చంద్రబాబు మీడియాతో మాట్లాడకూడదని, ర్యాలీల్లో పాల్గొనకూడదని, ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని పేర్కొంటూ విడిగా మరో ఆదేశాలను జారీచేసింది. హైకోర్టు ఆదేశాలు విడుదల కాగానే మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి పొలిట్‌బ్యూ చెరో లక్ష రూపాయల పూచీకత్తును ఎసిబి కోర్టుకు సమర్పించారు.

క్షణం ఒక యుగంలా గడిచింది : నారా భువనేశ్వరి

చంద్రబాబు అరెస్టుతో 53 రోజులు ఎంతో వేదన, తట్టుకోలేనంత బాధతో క్షణం ఒక యుగంలా నడిచిందని ఆయన భార్య నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఆయన విడుదల కాగానే ఉద్వేగానికి గురైన ఆమె సామాజిక మాధ్యమాల్లో తన స్పందన తెలియజేశారు. కష్ట సమయంలో తెలుగుజాతి నుంచి వచ్చిన మద్దతు ఎంతో ఊరటినిచ్చిందని, ఎప్పుడూ బయటకు రాని మహిళలు సైతం, కక్ష సాధింపు రాజకీయాలపై పోరాటంలో, రోడ్డెక్కి చేసిన నిరసనలు, వారు చూపిన తెగువ, మరింత స్ఫూర్తినిచ్చాయని భువనేశ్వరి తెలిపారు. 'నిజం గెలవాలి' పేరిట తాము చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె పేర్కొన్నారు. 'నా భర్త

ఆరోగ్య సమస్యల కారణంగానే...

ఆరోగ్య సమస్యల కారణంగానే చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు న్యాయమూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బెయిల్‌ను వ్యతిరేకిస్తూ సిఐడి చేసిన వాదనలను ఆయన తోసిపుచ్చారు. 'గత జూన్ 21 నుంచి ఆరు నెలల్లోగా కుడి కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ చేయించుకోవాలని చంద్ర బాబు వైద్యులు సిఫార్సు చేశారు.

ఆపరేషన్ కోసమే బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు కోరుతున్నారు. ఆయన వయసును కూడా పరిగణనలోకి తీసుకున్నాం, వద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు సహజం. దీనికి మెడికల్ బోర్డు ఎదుట హాజరయ్యేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ సిఐడి చేసిన వాదన ఆమోదయోగ్యంగా లేదు. ఇదే సమయంలో స్కిల్ కేసులో సిఐడి ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని సుప్రీంకోర్టులో వేసిన వ్యాజ్యం బెయిల్‌కు అడ్డంకికాదు. సుప్రీంకోర్టు తీర్పు చెప్పే వరకు బెయిల్ పిటిషన్‌ను విచారించవద్దని సిఐడి వాదించడం సబబు కాదు. నిందితులపై నేరారోపణల తీవ్రత కంటే వాళ్ల ఆరోగ్యం ముఖ్యం. దర్యాప్తులో భాగంగా జ్యుడిషియల్ కస్టడీలో మాత్రమే బాబు ఉన్నారు. పిటిషనర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు బెయిల్ మంజూరుకు యోగ్యులు. బెయిల్ మంజూరు చేసినప్పటికీ న్యాయ ప్రక్రియ నుంచి తప్పించుకునే ఆస్కారం ఏమాత్రం లేదు. సీఎంగా చేశారు. విపక్ష నేతగా ఉన్నారు, ప్రజలతో గట్టి సంబంధాలు ఉన్న వ్యక్తి . దేశం విడిచి పారిపోతారనేందుకు అస్కారమే లేదు. అన్ని అంశాలను లోతుగా పరిశీలించిన తర్వాతే 4 వారాలపాటు బెయిల్ మంజూరు చేస్తున్నాం.' అని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

మద్యం కేసులో....

మద్యం కేసులో నిందితుడిగా ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును నవంబరు 28 వరకు అరెస్టు చేయబోమని హైకోర్టుకు సిఐడి హామీ ఇచ్చింది. చంద్రబాబును మూడో నిందితుడిగా చేర్చుతూ సిఐడి నమోదు చేసిన మద్యం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన దాఖలు చేసిన వ్యాజ్యాన్ని మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది.

చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదిస్తూ స్కిల్ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే మద్యం కేసులో అరెస్టు చేయాలనే కుట్రలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వాదనను సిఐడి తరపున ఎజి తోసిపుచ్చారు. దీంతో విచారణను నవంబరు 21కి హైకోర్టు వాయిదా వేసింది.

విజయవాడలో జరిగిన సభలో మాట్లాడుతున్న బాలకాశి

అడుగడుగునా నిర్బంధం

- అయినా విజయవాడకు చేరుకున్న విద్యుత్ మీటర్ రీడర్లు
- ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలి : బాలకాశి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ ఆధ్వర్యాన పలు ప్రాంతాల నుంచి చేపట్టిన బైకు యాత్రలపై పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించినా ఏమాత్రం వెరవకుండా యాత్ర విజయవాడకు చేరుకుంది. రాష్ట్రంలోని శ్రీకాకుళం, అనంతపురం, కడప జిల్లాల నుంచి అక్టోబరు 27న చేపట్టిన బైకు యాత్రలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని విద్యుత్ కార్యాలయాలను సందర్శిస్తూ సాగాయి. ఈ సందర్భంగా అనంతపురం, కర్నూలు, ఒంగోలులో బైకు యాత్రలో వున్న పలువురిని పోలీసులు నిర్బంధించి కేసులు పెట్టినా లెక్క చేయకుండా పెద్ద సంఖ్యలో మీటర్ రీడర్లు బైకులతో విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌కు మంగళవారం చేరుకున్నారు. బాలోత్సవ్ భవన్‌లో జరిగిన సభనుద్దేశించి విద్యుత్ మీటర్స్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం బాలకాశి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 3,800 మంది విద్యుత్ మీటర్ రీడర్లకు కనీస వేతనాలు ఎక్కడా అమలు కావడం లేదని అన్నారు. వీరు ప్రతినెలా రాష్ట్రంలోని కోటి తొంబై లక్షల విద్యుత్ కనెక్షన్‌ల వద్దకు వెళ్లి రీడింగ్ తీస్తారని తెలిపారు. శాంతియుతంగా మీటర్ రీడర్లు తమ సమస్యలపై బైకు ర్యాలీ నిర్వహిస్తుండగా అనంతపురం, కర్నూలు, ఒంగోలు జిల్లాల్లో పోలీసులు అడ్డుకుని కేసులు పెట్టడం అన్యాయమని అన్నారు. విద్యుత్ సంస్థల్లో 20 ఏళుగా పనిచేస్తున్నా గుర్తింపునకు నోచుకోవడం లేదని అన్నారు. ఒక్కో బిల్లుకు కేవలం మూడు, నాలుగు రూపాయలు మాత్రమే చెల్లిస్తారని, ఇవి ఏమాత్రం సరిపోవని అన్నారు. కాంట్రాక్టర్లు పట్టించుకోరని అన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు శివారెడ్డి మాట్లాడుతూ.. యాజమాన్యం మీటర్ రీడర్లను పొమ్మనకుండా పొగ పెడుతోందన్నారు. జీతాలు పెంచకపోగా ఇంకా జీతాలు తగ్గించడం అన్యాయమని అన్నారు. ప్రతినెలా దాదాపు 2 వేల నుంచి 4 వేల ఇళ్లకు వెళ్లి రీడింగులు తీస్తారని తెలిపారు. అంత పనిచేసినా తమకు రూ.12 వేలకు మించి రావడం లేదని అన్నారు. కుదించిన పనిదినాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లోకి స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ ఉపాధికి ముప్పు ఏర్పడే ప్రమాదం వుందని, ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు. విద్యుత్ మీటర్లలో టెక్నికల్ అర్హతలు వున్నవారికి షిఫ్ట్ ఆపరేటర్లు, వాచ్ టు గార్డుగా నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆఫీసుల్లో వాచ్‌మెన్, ఆఫీస్ బాయ్స్‌గా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ హాజరత్‌వలి, పవన్ కుమార్, కిరణ్ కుమార్, కె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బర్డ్ ట్రస్టుకు రూ.70 లక్షల విరాళం

ప్రజాశక్తి- తిరుమల

టిటిడి బర్డ్ ట్రస్టుకు రూ.70 లక్షల విరాళం అందింది. కర్ణాటక రాష్ట్రం హరోహల్లికి చెందిన ఆర్కిడ్ లామినేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ తరపున బర్డ్ ట్రస్టుకు రూ.70 లక్షల 700 విరాళం అందించారు. ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇఒ ఎవి.ధర్మారెడ్డికి మంగళవారం అందజేశారు. ఏడు కొండలకు సూచికగా ఈ విరాళాన్ని అందించినట్టు దాత టి.బాలసుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

రాణించిన గెయిల్ ఇండియా

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని గెయిల్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 56 శాతం వృద్ధితో రూ.2,404.89 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,537.07 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.38,490.89 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ1లో 17 శాతం తగ్గి రూ.31,822.6 కోట్లుగా చోటు చేసుకుంది. మంగళవారం బిఎస్ఇలో గెయిల్ ఇండియా షేర్లు 1.30 శాతం పెరిగి రూ.119.95 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది ప్రారంభం నుంచి ఈ సూచీ 25 శాతం పెరిగింది.

రైలు ప్రమాదాలకు కేంద్రం బాధ్యత వహించాలి

- ఎన్నికల హామీలు అమలు చేయని బిజెపిని ఓడించండి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అశోక్ ధావలే

ప్రజాశక్తి- ప్రత్యేక ప్రతినిధి కర్నూలు

రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే డిమాండ్ చేశారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు... ఏడాది కాలంలో ఒడిశా తదితర ఐదు ప్రాంతాల్లో రైలు ప్రమాదాలు జరిగాయని చెప్పారు. ఎన్నికల హామీలు అమలు చేయని బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలులోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రైలు ప్రమాదాలు జరిగినప్పుడు అప్పటి రైల్వే మంత్రి లాల్ బహుదూర్‌శాస్త్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేశారని గుర్తు చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్న మోడీ హయాంలో సంవత్సర కాలంలోనే ఐదు పెద్ద రైలు ప్రమాదాలు జరిగినా ఏ ఒక్క మంత్రీ రాజీనామా చేయలేదని తెలిపారు. ఏ ఒక్క అధికారిపైనా చర్యలు తీసుకోలేదని, ఇది నరేంద్ర మోడీ పరిపాలన తీరని విమర్శించారు. ఇటీవల వందే భారత్ రైళ్లు ప్రారంభించామని గొప్పలు చెప్తోన్న బిజెపి... రైల్వే రంగ భద్రతపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. రైల్వేను ప్రయివేటీకరిస్తూ భద్రతను గాలికొదిలేసిందని విమర్శించారు. బిజెపి విదేశాంగ విధానం ఆందోళనకరంగా ఉందని, భారతదేశానికి మిత్ర దేశమైన పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తోన్నా నరేంద్ర మోడీ ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని అన్నారు. ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాకు సంఘీభావంగా ఓటింగ్ జరిగితే భారత ప్రభుత్వం పాల్గొనకుండా అమెరికా సామ్రాజ్యవాదానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. పాలస్తీనా ప్రజలు కేవలం ముస్లిములు కావడం వల్లనే బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు మద్దతు ఇస్తోందని విమర్శించారు. ప్రజల మధ్య మతం పేరుతో వైషమ్యాలు సృష్టించాలని చూస్తోన్న బిజెపి దేశాన్ని పాలించే అర్హత కోల్పోయిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను, యువతను, కార్మికులను, మహిళలను నమ్మకద్రోహం చేసిందని విమర్శించారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 679 మండలాలకుగానూ దాదాపు 400 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకూ కరువు మండలాలు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ... అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో నాలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. రాజస్థాన్‌లో 17, ఛత్తీస్‌గఢ్‌లో మూడు, మధ్యప్రదేశ్‌లో నాలుగు స్థానాల్లో పోటీ చేస్తున్నామని చెప్పారు. తెలంగాణాలో ఫ్రెండ్లీ పార్టీలతో ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. బిజెపిని, బిజెపి బలపరిచే రాజకీయ పార్టీలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- పిఎసిఎస్ ఉద్యోగుల దీక్షల్లో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

పోరాటలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఢిల్లీ రైతు పోరాటం స్ఫూర్తితో పిఎసిఎస్ ఉద్యోగులు పోరాడాలని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. గుంటూరులోని సహకార శాఖ కమిషనరేట్ కార్యాలయం వద్ద పిఎసిఎస్ ఉద్యోగులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కెఎస్.లక్ష్మణరావు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో సహకార ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సహకార రంగం ఉంటేనే ఉద్యోగులకు భద్రత ఉంటుందని తెలిపారు. సహకార రంగం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు పోరాడాలని కోరారు. 2014 నుండి పిఎసిఎస్ ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సహకార రంగంలో ఉద్యోగులకు ఇస్తున్న వేతనాలు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇస్తున్న వేతనాల కంటే తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగులకు సహకార సంఘాలే వేతనాలు ఇస్తున్నాయని, ప్రభుత్వం వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల వారికి అన్యాయం జరుగుతోందని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు కాస్తోకూస్తో సహకార సంఘాలే రుణాలు ఇస్తున్నాయని తెలిపారు. సహకార రంగం బాధ్యత రాష్ట్రపతిదని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా చట్టాల్లో మార్పులు చేస్తోందని విమర్శించారు. ప్రయివేటీకరణపై రైతులను చైతన్యం చేయాలని కోరారు. దీక్షల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార ఉద్యోగ సంఘాల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు అండగా వుంటాం

- ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు అండగా ఉంటామని ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు అన్నారు. కావలిలో ఆర్‌టిసి డ్రైవరు బత్తుల రామ్‌సింగ్‌పై దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యాధరపురంలోని ఆర్‌టిసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామ్‌సింగ్‌ను ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కెఎస్ బ్రహ్మానందరెడ్డితో కలిసి మంగళవారం ఆయన పరామర్శించారు. రామ్‌సింగ్ పూర్తిగా కోలుకునే వరకూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జిల్లాల ఎస్‌పిలకు ఆదేశాలు పంపామన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

రామ్‌సింగ్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, రీజనల్ కార్యదర్శి ఎన్‌కెవి భాస్కరరావు, నాయకులు శ్రీనివాసరావుతో కలిసి రామ్‌సింగ్‌ను ఆయన పరామర్శించారు.

కేసును విజయవాడ కోర్టుకు మార్చాలి : ఎపి జెఎసి అమరావతి

రామ్‌సింగ్‌పై జరిగిన దాడి కేసును విజయవాడ కోర్టుకు బదిలీ చేయాలని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు, జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. రామ్‌సింగ్‌ను ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు జివి నర్సయ్య, సుబ్రమణ్యం రాజుతో కలిసి ఆయన పరామర్శించారు. కేసుల విచారణ సందర్భంగా కావలికి వెళితే రామ్‌సింగ్‌పై కక్షతో దాడి చేసే అవకాశం వుందని అన్నారు.

వైభవంగా 'పైడితల్లమ్మ' సిరిమానోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి బొత్స

ప్రజాశక్తి - విజయనగరం టౌన్, కోట

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన విజయనగరం పైడితల్లమ్మ వారి సిరిమానోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు సిరిమానోత్సవాన్ని ప్రారంభిస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ గంటన్నర ఆలస్యంగా 4.35 గంటలకు ప్రారంభమైంది. పైడితల్లి ఆలయం వద్ద ఆర్‌డిఒ సూర్యకళ, పైడితల్లి అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి సిరిమాను రథం తాడులాగి లాంఛనంగా ప్రారంభించారు. ఎప్పటిలాగే పాలధార, అంజలి రథం, తెల్ల ఏనుగు, బెస్తవారి వల ముందు నడవగా, పైడితల్లి ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమానుపై విజయనగరం ఆలయం నుంచి కోట వరకు మూడుసార్లు ఊరేగారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో జనం హాజరైయ్యారు. ఎటువంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్టమైన బందోబస్తును, మూడంచెల బారికేడ్లను పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.

సిరిమానోత్సవాన్ని పలువురు ప్రముఖులు సందర్శించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణ నుంచి రాష్ట్ర విద్యాశాక మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులు, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు ఉత్సవానికి వచ్చారు. మాన్సాస్ ఛైర్మన్, ఆలయ ధర్మకర్త అశోక్ గజపతిరాజు, వారి కుటుంబ సభ్యులు కోట బురుజు పైనుంచి సిరిమాను ఉత్సవాన్ని తిలకించారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న బొత్స

అంతకుముందు బొత్స సత్యనారాయణ, అశోక్‌గజపతిరాజు దంపతులు వేర్వేరుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. జడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి, సినీనటుడు సాయికుమార్ తదితరులు తమ కుటుంబాలతో కలిసి అమ్మవారిని సందర్శించారు. పైడితల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు సందర్శకులు మంగళవారం వేకువ జాము నుంచి వేలాది మంది కిలోమీటరు మేర బారులు తీరారు.

గిరిజన హక్కుల రక్షణకు సిద్ధం కావాలి

- కోరన్న, మంగన్న వర్ధంతి సభలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం కృష్ణమూర్తి

ప్రజాశక్తి - కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని, వాటిని కాపాడుకునేందుకు కోరన్న, మంగన్న స్ఫూర్తితో గిరిజనులంతా ఐక్యమై ఉద్యమించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఎం కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం నీలకంఠాపురం పంచాయతీ మామిడిమానుగూడలో మంగళవారం కోరన్న, మంగన్న 56వ వర్ధంతి జరిగింది. తొలుత కోరన్న, మంగన్న స్తూపం వద్ద సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొండగొర్రి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆనాడు కోరన్న, మంగన్న పోరాటాల ఫలితంగా 1/70 చట్టం, జిసిసి, ఐటిడిఎ, ఆస్పత్రులు, ఆశ్రమ పాఠశాలలు వంటివి వచ్చాయని గుర్తుచేశారు. కానీ, కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ విధానం పేరుతో గిరిజనులను అడవుల నుంచి తరిమివేయడానికి ప్రయత్నిస్తోందని, దీనిపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా పోరాటానికి గిరిజనులంతా ఏకతాటికి వచ్చి కమ్యూనిస్టు పార్టీలకే పట్టం కట్టాలని, అప్పుడే నిజమైన పరిపాలన సాగుతుందని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె అవినాష్ మాట్లాడుతూ జిఒ 3ను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేస్తే రాష్ట్రంలోని వైసిపి, టిడిపి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు నిరసనగా కోరన్న, మంగన్న స్ఫూర్తితో పోరాడాలని కోరారు. చెముడుగూడ ఎంపిటిసి సభ్యులు ఎం రమణ మాట్లాడుతూ బోయ/వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్‌టి జాబితాలో చేర్చి గిరిజనులకు అన్యాయం చేయడానికి చూస్తున్నారని, వీటన్నింటికీ వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.

కోరన్న, మంగన్న స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం, గిరిజన సంఘాల నాయకులు

దస్తగిరిపై ఎస్‌సి, ఎస్‌టి, కిడ్నాప్ కేసు నమోదు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల (కడప జిల్లా)

వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని అరెస్టు చేసినట్లు జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు తెలిపారు. కడప జిల్లా ఎర్రగుంట్ల పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణ అనే యువకుడి ఫిర్యాదు మేరకు దస్తగిరిపై ఎస్‌సి, ఎస్‌టి, కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎస్‌సి కులానికి చెందిన లక్ష్మీనారాయణ, దూదేకుల కులానికి చెందిన ఇమాంబి డిగ్రీలో ప్రేమించుకున్నారని తెలిపారు. ఇమాంబి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆమె లక్ష్మీనారాయణతో సహజీవనం చేస్తున్నట్లు చెప్పారు.

దస్తగిరికి ఇమాంబి బంధువులు కావడంతో లక్ష్మీనారాయణ కులం పేరుతో దూషించి, బెదిరించి ఇమాంబిని పలువురు సహాయంతో బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లాడని తెలిపారు. లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు ఎర్రగుంట్ల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా కడప శివారులో పట్టుపడడంతో సిఐ ఈశ్వరయ్య పోలీసుస్టేషన్‌కు తరలించారన్నారు. దస్తగిరితో పాటు ఇమ్రాన్‌బాషా, రమీజా, అశ్రిన్, హైదర్‌బిపై కేసు నమోదు చేశామన్నారు. కమలాపురం కోర్టులో హాజరుపరచారు. కోర్టులో 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం కడప కేంద్ర కారాగారం తరలించారు.

నా భర్తను అక్రమంగా అరెస్టు చేశారు

తన భర్త దస్తగిరిపై అక్రమంగా కేసు బనాయించి అరెస్టు చేశారంటూ ఆయన భార్య షబానా ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చూడ్డానికి కూడా లోపలికి పంపడంలేదని, డబ్బుల కోసం, ఆస్తుల కోసమో కిడ్నాప్ చేయలేదని తమ బంధువుల పాప వేరొక కులం వారిని ప్రేమించడంతో మందలించి తీసుకువచ్చారే తప్ప ఏ తప్పు చేయలేదని తెలిపారు. తన భర్తను చూపించాలంటూ పోలీసుస్టేషన్ ముందు బైఠాయించడంతో పోలీసులు అనుమతిని ఇచ్చారు. తన భర్తకు ఎటువంటి హాని జరిగినా తమ కుటుంబానికి సిఎం జగన్ మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

జీవన సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సరోజనమ్మ

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా)

వివిధ రంగాల్లో నిస్వార్థ సేవలు అందిస్తున్నవారికి జీవన సాఫల్య పురస్కారాలు అందించనున్నామని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సరోజనమ్మ తెలిపారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ఈ పురస్కారాలకు నవంబర్ పదిలోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అన్నమయ్య జిల్లా పీలేరులో మీడియా సమావేశంలో మంగళవారం ఆమె మాట్లాడారు. 20 మంది ప్రముఖుల పేర్లతో 300 మంది విశిష్టమైన వ్యక్తులను గుర్తించి ఘనంగా సత్కరించుకోవడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సామాజిక సేవ, ఎన్‌జిఒ, పారిశ్రామికవేత్తలు, నాయకులు, సంఘ సంస్కర్తలు, నాటకరంగం, రచయితలు, ఫొటోగ్రఫి, మేకప్ మ్యాన్, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, సినీ ఫైటర్లు, ఎడిటర్లు, జానపద కళాకారులు, డాక్టర్లు, విద్య, వైద్య, న్యాయవాద, సాంస్కృతిక, నాటక, సినీ నటీనటులు, అర్చకులు, డబ్బింగ్ కళాకారులు, ఫ్యాషన్ డిజైనర్లు, సంగీత, నృత్య, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రయివేటు, ప్రభుత్వ రంగాల్లో ఉన్న వారందరూ ఈ అవార్డులకు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులను 6302908528, 9705313061 మొబైల్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపాలని కోరారు. ఎపిజె అబ్దుల్ కలాం, కోడి రామకృష్ణ, ఆదుర్తి సుబ్బారావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, లతామంగేష్కర్, మహానటి సావిత్రి, శ్రీదేవి, సిరివెన్నెల సీతారామశాస్త్రి, నూతన్ ప్రసాద్, రాజబాబు, శ్రీహరి పేర్లతో జీవన సాఫల్య పురస్కారాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఎంపికైన వారికి నవంబర్ 15న ఉదయం 11 గంటలకు తిరుపతి ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కార ప్రదానం చేస్తామని చెప్పారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచి: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

సవరణ

తేది: 29.10.2023 నాటి ఈ దినపత్రికలో ప్రచురించబడిన తేది: 27.10.2023 నాటి ఒక ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో రుణ ఖాతా నం.లు 9721679 & 16350186 రఘురామ్ ఇంజినీరింగ్ వర్క్స్& ఇతరులు కొరకు ఈ నోటీసులో **'వేలం తేది& సమయం'**ను "29.11.2023న ఉ॥11గం.ల నుండి మ॥ 12గం.లుకు" బదులుగా **"30.11.2023న ఉ॥11గం.ల నుండి మ॥12గం.లు"గా & ధరావత్తుకు చివరి తేది& సమయం"** ను "30.11.2023న సా॥05:00గం.లకు బదులుగా **"29.11.2023న సా॥05:00గం.లు"** గా చదువుకోగలరు. అన్ని ఇతర నియమాలు& నిబంధనలలో మార్పులేదు.

ప్రదేశం: విజయవాడ
తేది: 31.10.2023
సం/- అధీకృత అధికారి,
మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
పిడుగురాళ్ళ బ్రాంచి (04471), నిర్మల భవన్ మెయిన్ రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా. ఫోన్: 9324504471

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.16.11.2023, గురువారం, సా॥ 4-00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకోబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.16.11.2023, మధ్యాహ్నం 2-00 గం॥లకు లోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5000/-** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర.సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు గ్రాముల్లో
1	044716540002277	ఐతం విజయ్‌కుమార్, తండ్రి: చిన్న వెంకయ్య, డోర్ నెం.131/ఎ, రైల్వే స్టేషన్ రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా-522413	6 గ్రాములు

తేది: 31.10.2023
ప్రదేశం: పిడుగురాళ్ళ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పిడుగురాళ్ళ బ్రాంచి, పల్నాడు జిల్లా

LIC HFL LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.23బి-9-16/2, 1వ అంతస్తు, బి.పి.ఎల్ ప్లాజా, త్రినాధ్ లైఫ్‌స్టైల్ ఎదురుగా, ఆర్.ఆర్.పేట, ఏలూరు-534002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద-జారీచేయబడిన నోటీసు)

(I) ఋణగ్రహీత పేరు : **శ్రీమతి సింధు గుంటూరి (దరఖాస్తుదారు/ఋణగ్రహీత), భర్త : ఈశ్వర్ ఆదిత్యా వర్మ వత్సవాయి, శ్రీ ఈశ్వర్ ఆదిత్యా వర్మ వత్సవాయి (సహ-దరఖాస్తుదారు/సహ-ఋణగ్రహీత), తండ్రి: సూర్యనారాయణ రాజు,** ఫ్లాట్ నెం.407, 3వ అంతస్తు, హైమా రామచంద్ర రెసిడెన్సీ, సర్వే.నెం.99/3, 99/4, 99/6, గణేష్ టెంపుల్ దగ్గర, కొలనుకొండ నుండి పెదవడ్లపూడి రోడ్, పంచాయితీ ఆఫీస్ రోడ్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522501.

(II) హౌసింగ్ లోన్ ఖాతా నెం. **72040000698 (ఏరియా ఆఫీస్ : ఏలూరు)**

(III) చెల్లించవలసిన లోన్ బాకీ మొత్తము : **రూ.29,98,454.83 పై (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై నాలుగు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) 01.09.2023** నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలెను.

(IV) డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది : **31.08.2023**

(V) షెడ్యూల్ ఆస్తి వివరములు : షెడ్యూలు -ఎ : ఆంధ్రప్రదేశ్-522501, గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా ఇలకా, కొలనుకొండ గ్రామ పంచాయితీ, కొలనుకొండ గ్రామం, గణేష్ టెంపుల్ దగ్గర, సర్వే నెం.లు.99/3, 99/4, 99/6, 99/7లో అమ్మకపు దస్తావేజు నెం.3058/2020, తేది. 31/07/2020 ప్రకారం 3598.75 చ॥గ॥లు లేదా 3008.91 చ॥మీ॥లు విస్తీర్ణం అందుగల **"హైమా రామచంద్రా రెసిడెన్సీ"** అను పేరు గల రెసిడెన్సియల్ ఆస్తి నందు 55.33 చ॥గ॥లు లేదా 46.26 చ॥మీ॥ల అవిభాజ్యమైన వాటా కలిగిన భూమి యావత్తు ఆస్తినకు హద్దులు :

1వ ఐటమ్ : **తూర్పు** : కతిక సాంబయ్య, పుసుళ్లూరు బాపయ్య మరియు వెంకయ్య గార్ల ఆస్తి, **దక్షిణం** : పంట బోదె కెనాల్ **పడమర** : కొలనుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ, **ఉత్తరం:** పిడబ్ల్యూ మార్గం మరియు గొట్టిపాటి సాంబయ్య, గొట్టిపాటి తులసమ్మ గార్ల ఆస్తి.

షెడ్యూలు - బి : **"హైమా రామచంద్రా రెసిడెన్సీ"**, ఎ-బ్లాక్, 905 చ॥అ॥లు (కామన్ ఏరియాతో కలిపి) మరియు 120 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.407 యావత్తు ఆస్తి హద్దులు : **తూర్పు** : వరండా, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

పైన చెప్పబడిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** వారి నుండి ఇంటి ఋణం పొందియున్నారు. సదరు ఋణముకు పైన పేర్కొన్న ఆస్తిని ఈక్విటబుల్ తనఖా చేసియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను మరియు ఋణ ఒప్పందములను అనుసరించక మరియు సకాలంలో బకాయిలు చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. కావున **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు తనఖా ఉంచిన ఆస్తి పై తగు చర్యల నిమిత్తము తిరుగు రశీదుతో ఉన్న రిజిష్టర్ పోస్టు ద్వారా **తేది.31.08.2023 న డిమాండ్ నోటీసును** పంపినారు. పంపించిన డిమాండ్ నోటీసు తిరిగి వచ్చినందున ఈ పత్రికా మూలకముగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. కావున సదరు ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా కాంట్రాక్టు రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము పైన తెలిపిన మొత్తం బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 01.11.2023
ప్రదేశం : ఏలూరు
సం/- అధీకృత అధికారి,
ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ
NHAI

Roc No NHAI /71/06/2023, తేది. 15.10.2023
O/o. జాయింట్ కలెక్టర్, తిరుపతి జిల్లా & CALA, NH-71, తిరుపతి.

బహిరంగ ప్రకటన
భూమి యజమానులు / ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం

జాతీయ రహదారి 71లోని ఏలర్ - కాలూర్ (ప్యాకేజీ II) సెక్షన్ 4 లైన్లల నిర్మాణానికి కోసం సేకరించినందుకు భూమికి అవార్డు ప్రకటన

క్రింద జారీ చేయబడిన 03.03.2022 తేదీ నోటిఫికేషన్ మరియు 29.07.2022 నాటి నోటిఫికేషన్ భూమి యజమానులు / ఆసక్తిగల వ్యక్తుల అందరిని దయతో ఆహ్వానిస్తున్నాము. జాతీయ రహదారి నిర్మాణం కోసం భూమిని సేకరించడం కోసం NH చట్టం, 1956 సెక్షన్ 3A మరియు క్రింది వార్తాపత్రికలలో ప్రచురించబడింది.

క్రమ సంఖ్య	నోటిఫికేషన్	గ్రామం యొక్క సంఖ్య	ప్రచురించబడిన వార్తాపత్రికల పేర్లు	వార్తాపత్రిక తేదీ
1	సెక్షన్ 3A	2	1. సాక్షి (తెలుగు) 2. డెక్కన్ క్రానికల్ (ఆంగ్లము)	తేది. 10.03.2022
2	సెక్షన్ 3D & 3G	2	1. ప్రజాశక్తి (తెలుగు) 2. హన్స్ ఇండియా (ఆంగ్లము)	తేది. 04.02.2023

క్రింద వివరించిన విధంగా NH చట్టం, 1956 సెక్షన్ 3G క్రింద పేర్కొన్న భూమికి సంబంధించి దిగువ సంతకం చేసిన వ్యక్తి అవార్డును ప్రకటించినట్లు సమాచారం.

క్రమ సంఖ్య	మండలం పేరు	గ్రామం పేరు	అవార్డు నం. & తేది
1	చంద్రగిరి	నాగపట్ల	2వ అదనపు అవార్డు నం No.01 /నాగపట్ల/NH71/2023, Roc. No. NHAI/71/6/2023, తేది : 25.08.2023.
		మిట్టపాలెం	అవార్డు నం . 02/మిట్టపాలెం/NH71/2023 Roc. No. NHAI/71/6/2023, తేది : 25.08.2023.

NH చట్టం, 1956లోని సెక్షన్ 3E ప్రకారం సంబంధిత భూ యజమానులకు / ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి. భూసేకరణ ఏజెన్సీ (MoRTH/NHAI) క్రింద సంతకం చేసిన వారి వద్ద అవసరమైన పరిహారం మొత్తాన్ని ఉంచింది.

తదనుగుణంగా, సంబంధిత భూ యజమానులు / ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ అదనపు **బహిరంగ నోటీసు** ద్వారా తెలియజేయడమైనది. పరిహారం మొత్తాన్ని పొందేందుకు అర్హులైన హక్కుదారులు తమ పరిహార మొత్తాన్ని క్రింద సంతకం చేసిన వారి కార్యాలయం నుండి ఏదైనా పని దినములలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తీసుకోవచ్చు. 60 రోజుల వ్యవధిలోపు సదరు భూమిని క్రింద సంతకం చేసిన వారికి అప్పగించవలసినదిగా తెలియజేయడమైనది. లేని పక్షంలో 60 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పోలీసు సహాయంతో సదరు భూమిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

డి.కె. బాలాజీ IAS
జాయింట్ కలెక్టర్,
తిరుపతి జిల్లా & కాలా,
NH-71, తిరుపతి.

Building a Nation, Not Just Roads

నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఉత్పత్తి సదుపాయాల లీజింగ్ కొరకు ఆసక్తి వ్యక్తపరుచుట కొరకు ఆహ్వానం

చంద్ర ప్రకాశ్ జైన్, ట్రూ ఐపిఇ(ప్రై) లిమిటెడ్ యొక్క పూర్తి కాలపు డైరెక్టర్, అనునేను నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రీసొల్యూషన్ ప్రొఫెషనల్, రుణధాతల కమిటీ సూచనల క్రింద, నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఉత్పత్తి సదుపాయం యొక్క లీజింగ్ కొరకు దరఖాస్తు ఆహ్వానం. వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి.

1.	కార్పొరేట్ డెటర్ పేరు	మెసర్స్ నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటర్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబరు/ లిమిటెడ్ బియబిలిటీ గుర్తింపు నంబరు	U24232TG2009PTC064917
3.	కార్పొరేట్ డెటర్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏవేని) చిరునామా	రిజిస్టర్డు ఆఫీసు: యూనిట్ నం.1203ఎ, 11వ అంతస్తు, లెవల్ 12, వాసవి, ఎంపిఎం గ్రాండ్, యెల్లా రెడ్డి గూడ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500073.
4.	లీజు పై ఇవ్వబడు ఫ్యాక్టరీ లొకేషన్	సర్వే నం.113,114&115, కాలుకుంట్ల (గ్రా), మనపాడ్ (మం), జోగులాంబ గద్వాల్ (జిల్లా), తెలంగాణ-509128, వెబ్‌సైట్ https://nadhibio.com
5.	వ్యాపార కార్యకలాపాలు	కంపెనీ రోజుకు 70కి.లీ.ల ఉత్పత్తి సామర్థ్యంతో డిస్టిల్లెరీస్ ఉత్పత్తిచేయుటలో నియోగించబడినది.
6.	ఆర్‌పి యొక్క ప్రస్తుత స్థితి/పరిశీలనలు	1.ప్లాంట్ జులై 2022 నుండి మూయబడి ఉన్నది; 2. నిర్వహణకు ముందు ప్లాంట్ కొంత మూలధనం వ్యయం కావలసి ఉంది; మరియు 3. దరఖాస్తుదారు ఆర్థిక ఆఫర్‌కు సంబంధించిన వివరాలలో తప్పనిసరిగా పేర్కొనవలెను.
7.	కార్పొరేట్ డెటర్ యొక్క ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	**జూన్ 05, 2023** (ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్ వారు తేది **మే 26, 2023**న ఆదేశాలు ఇచ్చారు) C.P. (I.B) No.99/7/HDB/2022
8.	రీసొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు& రిజిస్ట్రేషన్ నంబరు	మెసర్స్ ట్రూ ఐపిఇ ప్రైవేట్ లిమిటెడ్. IBBI NO. IBBI/IPE-0151/IPA-1/2023-24/ 50052
9.	ఈఓఐ దాఖలుచేయుటకు చివరి తేది	17 నవంబర్, 2023
10.	ప్లాంట్‌ను సందర్శించు తేదీలు	8 నవంబర్ & 9 నవంబర్ 2023
11.	సంప్రదించాల్సిన వివరాలు	Email id : Jain_cp@yahoo.com M. No. 9824036127
12.	అర్హత	ఆసక్తిగల పార్టీలు, 1. రూ.10 కోట్ల (విడిగా లేదా ఉమ్మడిగా) కనీస విలువతో ఫార్మాసీటికల్స్, చక్కర, కెమికల్, స్పిరిట్ మొ॥ రంగాలలో తయారి సదుపాయ నిర్వహణలో అనుభవం కలిగియుండవలెను. 2. వారు కాని లేదా వారి సంబంధిత పార్టీలు ఆపరేషనల్ క్రెడిటర్, ఫైనాన్షియల్ క్రెడిటర్, సస్పెన్సుడ్ మేనేజిమెంట్ విధానం ద్వారా ఆసక్తిలో ఏవేని అభిప్రాయ బేధం ఉండకూడదు.
13.	కాలవ్యవధి	లీజు కాలవ్యవధి 12 నెలలు లేదా అడ్జకేటింగ్ అథారిటీచే (ఒక వేళ ఏవేని) రీసొల్యూషన్ ప్లాన్ యొక్క ఆమోదం ఏది ముందు ఐతే అది.
14.	ధరావత్తు (రిఫండబుల్)	రూ. 10 లక్షలు.

ఈ విషయంలో రుణధాతల కమిటీ నిర్ణయమే తుది నిర్ణయం మరియు త్రోసిపుచ్చలేము అని దయచేసి గమనించండి. అర్హతగల ఆసక్తిగల పార్టీలతో మాత్రమే వివరణాత్మక నియమాలు& షరతులు పై చర్చింబడుతుంది. తప్పుడు సమాచారం దాఖలుచేసిన లేదా కమిట్‌మెంట్‌ను పాటించుటలో విఫలం చెందినచో ధరావత్తు జప్తుచేయబడుతుంది.

సం/-
చంద్ర ప్రకాశ్ జైన్
పూర్తికాలపు డైరెక్టర్
మెసర్స్ ట్రూ ఐపిఇ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రీసొల్యూషన్
IBBI NO. IBBI/IPE-0151/IPA-1/2023-24/50052

తేది: 01.11.2023
ప్రదేశం: హైదరాబాద్

సంపాదకీయం

తక్షణమే కాల్పుల విరమణ

మాటలకందని మారణహోమం.. ఊహకందని యుద్ధోన్మాదం... గాజాలో పెను మానవీయ విపత్తుకు దారితీస్తోంది. 23 లక్షల జనాభా కలిగిన గాజా స్ట్రిప్‌లో గత మూడు వారాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ మారణకాండను ఎంత ఖండించినా తక్కువే. ఇది మానవాళి పట్ల మహా నేరం. అన్ని అంతర్జాతీయ చట్టాలను, మానవ హక్కులను కాలరాస్తున్న ఈ ఇజ్రాయిల్ ఉగ్రవాద చర్యకు వ్యతిరేకంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌తో సహా పలు దేశాల్లో నిరసనలు హోరెత్తుతున్నాయి. లండన్‌లో ఆదివారం అయిదు లక్షల మందితో జరిగిన భారీ ర్యాలీ ఇజ్రాయిల్ ఆటవిక దాడులను నిర్ద్వంద్వంగా ఖండించింది. అమాయక పౌరుల సామూహిక హననాన్ని ఆపేందుకు తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని అంతర్జాతీయ సమాజం ముక్త కంఠంతో డిమాండ్ చేసింది. నెతన్యాహు నేతృత్వంలోని ఫాసిస్టు ప్రభుత్వం వీటిని బేఖాతరు చేస్తూ తన హంతక దాడులను మరింత ఉధృతం చేయడం దాని కండకావరాన్ని తెలియజేస్తోంది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల అండ చూసుకునే అది ఇంతగా పేట్రేగిపోతోంది. కాల్పుల విరమణకు అంగీకరించడమంటే హమాస్ మరింత బలపడేందుకు అవకాశమివ్వడమేనని, ఉగ్రవాదానికి మరింత ఊతమివ్వడమేనంటూ నెతన్యాహు చేసిన వ్యాఖ్యలు ఆయనలోని కరడుగట్టిన జాతి దురహంకారానికి దర్పణం పడుతున్నాయి... అక్టోబరు 7 హమాస్ దాడి తరువాత నుంచి ఇజ్రాయిల్ గాజాపై నిరంతరాయంగా సాగిస్తున్న దాడుల్లో ఇళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు చివరికి ఐరాస సహాయక శిబిరాలు సైతం ధ్వంసమయ్యాయి. ఓ వైపు గగన తలం నుంచి బాంబుల వర్షం కురిపిస్తూ, మరోవైపు భూతల దాడులు, సముద్రం నుంచి ఇలా ముప్పేట దాడులు సాగిస్తూ, అపారమైన ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగిస్తున్నది. అభంశుభం తెలియని పసిబిడ్డలను, అమ్మలను సైతం అంతమొందిస్తోంది. ఈ మారణహోమాన్ని ఖండించి, పాలస్తీనీయులకు అండగా నిలవాల్సిన భారత్ తద్భిన్నమైన వైఖరి తీసుకోవడం దారుణం.

1948లో పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయిల్ ఏర్పడినప్పటి నుంచి ఒక పథకం ప్రకారం భూ ఆక్రమణకు పాల్పడుతూ పాలస్తీనీయులను తన సొంత గడ్డపై శరణార్థులుగా మార్చింది. తూర్పు జెరూసలెం రాజధానిగా 1967 నాటికి ముందున్న సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు ఐరాస చేసిన తీర్మానాలను తుంగలో తొక్కి దాదాపు 90 శాతం పాలస్తీనా భూభాగాన్ని కబళించింది. తీర్మానాలు, ఒడంబడికలు ఎన్ని జరిగినా... వాటన్నింటినీ అమెరికా, పశ్చిమ దేశాల మద్దతుతో బాహాటంగా ఉల్లంఘిస్తున్నది. గాజాను బహిరంగ జైలుగా మార్చేసింది. శాంతియుత మార్గంలో వెళితే పది రెట్లు బలంతో అణచివేతకు దిగుతున్నదని, దీనికి సాయుధ ప్రతిఘటనే మార్గం అన్న భావన నుంచి ఉద్భవించినదే హమాస్ అనే విషయం గుర్తించాలి. అక్టోబరు 7 దాడి తరువాత ఆగమేఘాల మీద ఇజ్రాయిల్‌లో పర్యటించిన అమెరికా, ఫ్రాన్స్, యుకె అధినేతలు ఈ యుద్ధానికి మరింత ఆజ్యం పోశారు. . అమెరికా, బ్రిటన్ ఇచ్చిన ఆయుధాలతోనే ఇజ్రాయిల్ పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్నది. వారికి ఆహారం, మందులు, అత్యవసర వైద్యం సైతం అందకుండా దిగ్బంధించి మానవీయ సంక్షోభానికి కారణమవుతున్నది. ఈ దాడుల్లో ఇప్పటివరకూ 3,200 మందికిపైగా చిన్నారులుసహా ఎనిమిదివేల మందికిపైగా పాలస్తీనా వాసులు చనిపోయారు. ఈ మృతుల్లో 75 శాతం చిన్నారులు, మహిళలేనని ఐరాస తాజా నివేదికలో పేర్కొంది.

కాల్పుల విరమణ పాటించాలని, పౌరులందరికీ రక్షణ కల్పించి, తక్షణమే మానవతా సాయం అందించాలని కోరుతూ ఐరాస జనరల్ అసెంబ్లీలో తెచ్చిన తీర్మానానికి అనుకూలంగా 121 దేశాలు, వ్యతిరేకంగా 14 ఓటు వేయగా, భారత్, మరో 44 దేశాల ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. అలీనోద్యమానికి కట్టుబడి గాంధీ, నెహ్రూ కాలం నుంచి అనుసరిస్తున్న వైఖరికి భిన్నంగా మోడీ సర్కారు వ్యవహరించి పాలస్తీనీయులకు తీరని ద్రోహం చేస్తున్నది. ఇండియా- మధ్య ఆసియా-యూరోప్ వాణిజ్య కారిడార్‌లో అదానీ ఓడరేవులకు నష్టం కలగకూడదనే ఉద్దేశంతోనో, అమెరికా ఒత్తిడి ఫలితమో కానీ ఇజ్రాయిల్ ఫాసిస్టు దాడులకు మద్దతు పలకడం ద్వారా భారత దేశ ప్రతిష్టను మోడీ ప్రభుత్వం మంటగలిపింది. భారత విదేశాంగ విధానాన్ని అమెరికా అనుకూల, ఇజ్రాయిల్ అనుకూల విధానంగా మార్చిన మోడీ ప్రభుత్వ ఈ తిరోగమన వైఖరిని ప్రతి ఒక్కరూ నిరసించాలి. అదే సమయంలో అమెరికా, పశ్చిమ దేశాలు సహా ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనా వాసులకు మద్దతుగా సాగుతున్న సంఘీభావ కార్యక్రమాల్లో దేశంలోని లౌకిక, ప్రజాతంత్రవాదులంతా పాల్గొనాలి. తక్షణమే కాల్పుల విరమణ పాటించేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి పెంచాలి.

మహనీయుల మాట

అందమైన బాహ్యరూపం ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు. కానీ విప్లవం పట్ల నిబద్ధత గల ఆత్మసౌందర్యం ఏనాటికీ మోసం చెయ్యదు.

- మావో జెడాంగ్

పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి

విశ్లేషణ

వి. రాంభూపాల్

రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు పెరుగుతున్నది. ఆహార పంటలు గిట్టుబాటుకాక వాటి సాగు తగ్గడంతో ఉద్యాన పంటల సాగు మరింతగా పెరుగుతున్నది. నిమ్మ, బొప్పాయి, టమోటా, మిరప, నూనె పంటల ఉత్పత్తిలో దేశంలో మన రాష్ట్రానిది మొదటి స్థానం. దేశంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం పండ్లలో మన రాష్ట్రం నుండి 15.6 శాతం ఉత్పత్తి అవుతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2014-15లో 91.00 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన పంటల దిగుబడి వస్తే అది 2020-21లో కోటి 95 లక్షల టన్నుల దిగుబడికి పెరిగింది. సాగు విస్తీర్ణం సుమారు 45 లక్షల ఎకరాలకు పెరిగింది. ఒక్క అనంతపురం జిల్లాలోనే 5,69,775 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఈ పురోగతి మా గొప్పతనం అంటూ గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి తమ ఖాతాల్లో వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ పండ్ల తోటల సాగు ఎందుకు పెరుగుతున్నది, ఆ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? వాటిని పరిష్కరించడంలో తమ పాత్ర ఏమిటి? పండ్ల తోటల ఉత్పత్తిలోకి చొరబడుతున్న కార్పొరేట్ కంపెనీలను నివారించకపోతే వచ్చే ప్రమాదాలు ఏమిటి? అని పాలకులు శ్రద్ధ పెట్టడంలేదు.

తగ్గిన ఆహార పంటల సాగు-పెరిగిన పండ్లతోటలు

ఆంధ్ర రాష్ట్రం ధాన్యాగారం అన్నది ఒకప్పటి గొప్పగా మారింది. 1990 నుండి పాలకుల విధానాల్లో మార్పు వచ్చింది. ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలను ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను తీర్చే వ్యవసాయ ఉత్పత్తులకు కృత్రిమ గిరాకీ పెరిగింది. దానికితోడు ఆహార పంటలకు గిట్టుబాటు ధరలు అందని రైతాంగం సులభంగా ఇతర పంటల వైపు మళ్ళారు. దీని ప్రభావం స్పష్టంగా మన రాష్ట్రంలో కనిపిస్తుంది. 2010-11లో 45.56 లక్షల హెక్టార్లలో ఆహారధాన్యాలు సాగు కాగా, 2021-22లో 41.34 లక్షల హెక్టార్లు, 2022-23లో (ముందస్తు అంచనా ప్రకారం) 39.59 లక్షల హెక్టార్లకు పడిపోయింది.

రాష్ట్ర విభజన నాటికి పండ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉన్నది. గత తొమ్మిది సంవత్సరాలలో పెరిగిన దిగుబడుల కారణంగా మన రాష్ట్రం ... దేశంలో కీలక స్థానానికి చేరింది. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో సాగవుతున్న అరటి, బత్తాయి, మామిడి, బొప్పాయి సాగులో దేశంలోనే మనం ముందుపీఠిన ఉన్నాము. అనంతపురం జిల్లాలో 2018-19లో రెండున్నర లక్షల ఎకరాల్లో సాగయిన పండ్లతోటలు, 2023-24 నాటికి నాలుగు లక్షల 30 వేల ఎకరాలకు విస్తరించాయి. కాయగూరలు సుమారు 52 వేల ఎకరాల నుండి 11,97,750 ఎకరాలలో, మసాలా దినుసులు 20 వేల ఎకరాల్లో, పూలతోటలు 5 వేల ఎకరాల్లో సాగవుతున్నాయి. జిల్లాలో 37,078 హెక్టార్లలో సాగయిన బత్తాయి 8,89,879 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయ్యింది. టమోటా 66,265 ఎకరాల్లో సాగు పెరిగింది. మన రాష్ట్రంలో పండే పండ్లు, మసాల దినుసులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 22 నుండి 26 రకాల పళ్లు, 28 రకాల కూరగాయలు, 16 రకాల సుగంధ ద్రవ్యాలు రాష్ట్రంలో రైతులు సాగు చేస్తున్నారు. పండ్ల తోటలతో పాటు ఉల్లి, టమోటా, వివిధ రకాల పూలు వేల హెక్టార్లలో సాగు అవుతున్నది. అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో ఈ పంటలు ఎక్కువగా సాగవుతున్నాయి. నేల స్వభావం పండ్ల తోటల సాగుకు తోడ్పతుంది.

అన్ని రకాల పండ్లకు మద్దతు ధరల విధానం ప్రవేశపెట్టాలి. పండ్ల తోటలకు, దిగుబడి ఆధారిత వాతావరణ సమగ్ర పంటల బీమా పథకం అమలు పరచాలి. బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి. హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుకై ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలి. ఉద్యాన పంటలు సాగు అవుతున్న ప్రాంతాలను మండలాన్ని యూనిట్‌గా తీసుకొని స్థానికంగా కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయాలి. పెట్టుబడి సాయం, కుటుంబం ఆధారంగా కాకుండా, ఎకరాల ఆధారంగా ఎకరాకు కనీసం రూ.10 వేలు ప్రకారం 10 ఎకరాల వరకు ఇవ్వాలి. పండ్ల తోటలకు అనుబంధంగా స్థానికంగా జ్యూస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలి. చీనీ మార్కెట్‌లో ఈనామ్ వ్యవస్థను రద్దు చేసి, వేలం పాట ద్వారా అమ్మకాలు జరపాలి. రైతు భరోసా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో వుంచి 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలి.

కొత్త పంటలు- కొత్త సమస్యలు

వస్తున్న మార్పులకనుగుణంగా వ్యవసాయంలో కొత్త పంటలు సాగు కావలసిందే. ఈ కొత్త పంటలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన విజ్ఞానాన్ని అందించడానికి అవసరమైన సిబ్బంది, విత్తనాలు, పురుగు మందులు, రుణ సదుపాయాలు అందివ్వాలి. ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. ఉద్యానపంటల ఆధారిత పరిశ్రమలు స్థానికంగా నిర్మించాలి. కానీ ప్రభుత్వాలు ఇలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అందువల్ల ఉద్యాన పంటల రైతులు తీవ్ర సమస్యల్లో కూరుకుపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రాయలసీమ ప్రాంతంలో గత నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టితో అన్ని రకాల పండ్లతోటలు భారీగా నష్టపోయాయి. పండ్లతోటలు ఒక్కసారి ఇలా నష్టం పోవడం అంటే ఒక పంట నష్టపోయినట్లు కాదు, ఐదు నుండి ఏడు సంవత్సరాల పెట్టుబడి నష్టం జరిగినట్లు, ఒక తరం అంటే సుమారు 35 సంవత్సరాల పంట నష్టం జరిగినట్లు. అలాంటి విపత్కర పరిస్థితులను పేదరైతులే కాదు మధ్యతరగతి రైతులు కూడా తట్టుకోవడం సాధ్యం కాదు. అసాధారణ నష్టం జరిగినప్పుడు అసాధారణంగా ప్రభుత్వాలు ఆదుకోవాలి. కానీ దశాబ్దాల క్రితం రూపొందించిన నిబంధనల పేరుతో ఉద్యాన పంటల నష్టానికి ప్రభుత్వం తగిన సహాయం చేయడంలేదు. గత సంవత్సరం వడగండ్ల వానలు, భీకరగాలుల వల్ల అరటి, బొప్పాయి, మామిడి, టమోటా లాంటి అనేక పంటలు అప్పులు చేసి, పంటలు సాగు చేస్తే కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద విశ్వాసం కోల్పోయి, గత నాలుగు సంవత్సరాల్లో అనంతపురం జిల్లాలో 2019లో 46 మంది, 2020లో 67 మంది, 2021లో 44 మంది, 2022లో 62 మంది, 2023లో ఇప్పటివరకు 26 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కావున పెరుగుతున్న సాగు ఖర్చులు తగ్గించి ఆత్మహత్యల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని రైతుల ఆత్మహత్యలు నివారించాలి.

దళారుల దగా

పండిన పంటను అమ్ముకోవడానికి స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం లేదు. పన్నుల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ సదుపాయం కల్పించడంలో ఉద్దేశ్యపూర్వకమైన అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. దీన్ని అవకాశంగా తీసుకుని దళారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అనంతపురం జిల్లాలో పది టన్నుల బత్తాయి అమ్మితే ఒకటిన్నర టన్ను ఉచితంగా దళారీలకు రైతులు చెల్లిస్తున్నారు. అరటి ధర మీద 10 శాతం కమీషన్ దళారులకు చెల్లిస్తున్నారు. అలాగే ద్రాక్ష, మామిడి, నిమ్మ, దానిమ్మ ఇలా అన్ని పంటల ధరలపై 10 నుండి 15 శాతం కమీషన్ చెల్లిస్తే తప్ప రైతులు అమ్ముకోలేని పరిస్థితి. వీరికి తోడు పంటల పెట్టుబడికి అప్పులు ఇచ్చే వడ్డీవ్యాపారుల దోపిడి పెరిగిపోతున్నది. మిరప, ఉల్లి లాంటి పంటల సాగుదార్లలో అత్యధికమంది కౌలు రైతులు. వీరు ముందస్తు కౌలు చెల్లించాల్సి రావడం, ప్రభుత్వ రుణ సదుపాయం లేకపోవడంతో ఈ ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తుంది. అలాగే ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులను లూటీ చేస్తున్నారు. అప్పు అంటే నాశిరకం విత్తనాలు, పురుగు మందులు ఇచ్చే పరిస్థితి చాలా చోట్ల కొనసాగుతున్నది. వీటిని తనిఖీ చేసే విధానం అమలులో నిర్వీర్యం అయ్యింది.

ప్రభుత్వ నిరాదరణ

ఈ పంటలను ప్రోత్సహించడానికి గతంలో ప్రభుత్వాలు తుంపర సేద్యం పేరుతో డ్రిప్, స్ప్రింక్లర్లు అధిక సబ్సిడీతో ఇచ్చారు. పండ్ల మొక్కలు ఉచితంగా ఇవ్వడం, తొలుత మూడు సంవత్సరాల పాటు ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకానికి నిధులు ఇవ్వటం, తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు ఇవ్వటం వంటి కొన్ని ప్రోత్సాహకాలను అందించారు. దీనివల్ల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. 2003-04లో 5,001 మంది రైతులకు 8,787 హెక్టార్లకు డ్రిప్, స్ప్రింక్లర్లు మంజూరు కాగా, 2017-18 నాటికి 18,677 మంది రైతులకు 22,717 హెక్టార్లకు విస్తరించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాను కూడా కలిపి చూస్తే 2003-04 సంవత్సరంలో 9,737 మంది రైతులు 17,468 హెక్టార్లు, 2017-18 నాటికి 29,720 మంది రైతులు 34,814 హెక్టార్లకు ఈ సదుపాయం విస్తరించింది.

ప్రస్తుత వైసిపి రాష్ట్ర ప్రభుత్వం డ్రిప్, స్ప్రింక్లర్లు మంజూరు చేయడాన్ని నిలిపివేయడంతో సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు, రైతులపై అదనపు భారం పడింది. 2022-23లో 11,061 మంది రైతులు 13,671 హెక్టార్లలో, 2023-24 సంవత్సరంలో మరింతగా తగ్గి 6,827 మంది రైతులు 8,349 హెక్టార్లలో మాత్రమే ఈ పరికరాలు అందాయి. పండ్లతోటల సాగు మధ్యలో ప్రభుత్వం సబ్సిడీ నిలిపివేయడంతో పంటలను రక్షించుకోవడానికి ఎకరాకు రూ. 60 వేల వరకు ఖర్చు చేసి డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకోవలసి వచ్చింది.

ప్రభుత్వ ఉదాసీనతను కార్పొరేట్ శక్తులు సొమ్ము చేసుకుంటున్నాయి. ఉద్యాన పంటల రైతులతో పంట ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. పండిన పంటను గ్రేడింగ్ పేరుతో నిలువునా ముంచుతున్నారు. వేల ఎకరాల్లో ఒకే రకం కాయగూరలు సాగు చేయించే ప్రయత్నం ఈ కంపెనీలు పెద్దఎత్తున చేస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు

అన్ని రకాల పండ్లకు మద్దతు ధరల విధానం ప్రవేశపెట్టాలి. పండ్ల తోటలకు, దిగుబడి ఆధారిత వాతావరణ సమగ్ర పంటల బీమా పథకం అమలు పరచాలి. బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి. హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుకై ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలి. ఉద్యాన పంటలు సాగు అవుతున్న ప్రాంతాలను మండలాన్ని యూనిట్‌గా తీసుకొని స్థానికంగా కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయాలి. పెట్టుబడి సాయం, కుటుంబం ఆధారంగా కాకుండా, ఎకరాల ఆధారంగా ఎకరాకు కనీసం రూ.10 వేలు ప్రకారం 10 ఎకరాల వరకు ఇవ్వాలి. పండ్ల తోటలకు అనుబంధంగా స్థానికంగా జ్యూస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలి. చీనీ మార్కెట్‌లో ఈనామ్ వ్యవస్థను రద్దు చేసి, వేలం పాట ద్వారా అమ్మకాలు జరపాలి. రైతు భరోసా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో వుంచి 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలి. డ్రిప్, స్ప్రింకర్లపై జిఎస్టీ రద్దు చేసి, దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 90 శాతం సబ్సిడీ ఇవ్వాలి. పంట నష్టం పరిహారం నిబంధనల జీవో సవరించాలి. నేలరాలిన పండ్లకు పరిహారం ఇచ్చే విధంగా జీవో సవరించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పరిహారం ఇవ్వాలి. పండ్లతోటల రైతులు సంఘటితమై సమస్యల పరిష్కారానికి పోరాడాలి. అందుకు విశాల ఐక్య రైతు ఉద్యమం నేటి అవసరం.

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

విద్యార్థుల త్యాగం ఉక్కు ఉద్యమానికి ఊపిరి

సందర్భం

దేశానికి, రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ, విద్యార్థులకు ఉపాధి కల్పిస్తూ, దళిత, గిరిజనులకు రిజర్వేషన్లు ఇస్తూ, సొంత గనులు లేకపోయినా ఒడిదుడుకులు ఎదుర్కొంటూ లాభాలు గడించి, రూ. మూడు లక్షల కోట్ల ఆదాయం కలిగిన విశాఖ ఉక్కును కేవలం రూ. 13 వేల కోట్లకు అమ్మకానికి పెట్టడం దేశ ద్రోహం. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తున్నా...అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేనలు మోడీకి భజన చేస్తున్నాయే తప్ప నోరెత్తి ఒక్క మాట అనట్లేదు. మన భవిష్యత్తు కోసం ఫ్యాక్టరీని రక్షించుకోవడానికి, రాష్ట్ర అభివృద్ధి కోసం స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవడానికి ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటం 1000 రోజులుకు చేరుకుంటున్న సందర్భంగా ...ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రజా ఉద్యమంగా మార్చడానికి రాష్ట్రంలో విద్యార్థి, యువజన సంఘాలు పూనుకున్నాయి. నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి.

నవంబరు 1 విశాఖ పట్నానికి ఒక చారిత్రాత్మక దినం. ఇదే రోజున 1966లో విశాఖ స్టీల్ ప్లాంట్ సాధన కోసం విద్యార్థులు నేలకొరిగారు. సంఘటన జరిగి 57 ఏళ్ల అవుతున్నా విద్యార్థుల నెత్తుటి తడి ఈ నేలపై ఇంకా సజీవంగానే ఉంది. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదం మారుమోగుతూనే ఉంది. మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్ముతామని ప్రకటించి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా అడుగు ముందుకు వేయలేకపోవడానికి కారణం ఆ నెత్తుటి వేడే. ఆనాటి పోరాట స్ఫూర్తే ఉక్కు పరిశ్రమ పరిరక్షణ పోరాటానికి ఊపిరి పోస్తోంది. నాటి విద్యార్థుల త్యాగాలే రేపు నవంబర్ 8న 'ఉక్కు మాదే - హక్కు మాదే' నినాదంతో దిక్కులు పిక్కటిల్లేలా రాష్ట్రంలో విద్యార్థుల్ని, యువకుల్ని బృహత్తర పోరాటానికి సంసిద్ధులను చేస్తోంది.

నాటి త్యాగాలే నేటి పోరాట ఆయుధాలు

అప్పట్లో ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ ఉక్కు పరిశ్రమ స్థాపించడానికి విశాఖపట్నం అనువైనదని తేల్చింది. నాటి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడకపోవడంతో దీని సాధనకు పోరాటం ప్రారంభమైంది. అప్పటికే బంద్, హర్తాళ్, రైల్ రోకోలు ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు జరిగాయి. ఈ ఉద్యమాన్ని అణిచివేసినందుకు అక్రమ అరెస్టులు, లాఠీ చార్జీలు, లాకప్‌లో వేసి కొట్టడం వంటి నిర్బంధాలను ఎదిరించి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం మార్మోగింది. ఈ సందర్భంగానే 1966 నవంబర్ 1న విద్యార్థులు, యువకులు, మహిళలు విశాఖ ఎ.వి.యన్ కాలేజీ నుండి పాత పోస్టాఫీస్ వరకు పెద్ద ర్యాలీ చేపట్టారు. అలా వెళు తున్న ర్యాలీపై పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పులను నిరసిస్తూ జరిగిన ప్రదర్శనపై మళ్ళీ కాల్పులు జరిపి ఇద్దరిని బలి తీసుకున్నారు. ఈ కాల్పులు జరిగి నేటికి 57 సంవత్సరాలు గడిచింది. ఉక్కు పరిశ్రమ సాధన కోసం ముక్కోటి ఆంధ్రులు ఒక్కటై జరిపిన పోరాటంలో రాష్ట్ర వ్యాప్తంగా 32 మంది వీరమరణం పొందారు. పోలీస్ కాల్పుల్లో 100 మందికి పైగా గాయాల పాలయ్యారు. వేలాది మంది లాఠీ దెబ్బలు తిన్నారు. 67 మంది శాసనసభ్యులు రాజీనామా చేశారు. ఈ పోరాటాల ఫలితంగానే ఉక్కు పరిశ్రమను విశాఖలో స్థాపించుకున్నాము. దీనిని ఇప్పుడు మోడీ ప్రభుత్వం కారు చౌకగా అమ్మకానికి పెట్టింది. విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మడం అంటే తెలుగు వాడి ఆత్మగౌరవం అమ్మడమే. ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఆనాడు విద్యార్థులు ప్రాణ త్యాగం చేస్తే, వారి స్ఫూర్తితో నేడు విద్యార్థులు పోరాటానికి సిద్ధమయ్యారు. అమ్మకాన్ని అడ్డుకుంటున్నారు.

లాభాలు పొంది నష్టాల పేరుతో అమ్మేస్తున్నారు

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నాడు కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి రూ.4900 కోట్లు మాత్రమే. ఈ పరిశ్రమ నిర్మాణం పూర్తి కావడానికి ఈ సంస్థ అప్పుడే రూ.2500 కోట్లు అప్పు చేసి నిర్మించుకుంది. అలా నిర్మించి ఉత్పత్తి చేసి, లాభాలు సంపాదించి తన లాభాలు నుండి పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.54 వేల కోట్లు చెల్లించింది. ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.22 వేల కోట్ల అప్పులో ఉంది. అందుకే అమ్ముతున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కరోనా కాలంలో కార్పొరేట్లుకు రూ.68 వేల కోట్లు అప్పులు మాఫీ చేసింది మోడీ ప్రభుత్వం. మరో రూ. రెండు లక్షల కోట్లు పన్నులు వసూలు చేయకుండా మినహాయింపు ఇచ్చింది. అదే సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ నుండి ప్రతి రూపాయి వసూలు చేసింది. గత ఎనిమిదేళ్ళలో కార్పొరేట్ కంపెనీలకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసిన మోడీ...ప్రభుత్వ రంగాన్ని మాత్రం అప్పుల పేరుతో అమ్మేస్తున్నాడు. ఇది దేశ ద్రోహం.

నష్టాలకు కారకులు ఎవరు?

ప్రైవేట్, కార్పొరేట్లు నడుపుతున్న స్టీల్ పరిశ్రమకు సొంత గనులు ఇచ్చిన ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఇవ్వలేదు. దీనికి తోడు హుదూద్ తుఫాన్‌లో వందల కోట్లు నష్టం వచ్చినా పైసా ఇవ్వలేదు. రాయిబరేలీలో రైలు చక్రాల పరిశ్రమకు రూ. 1000 కోట్లు ఖర్చు పెట్టించింది కేంద్రం. 2009లో ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.4 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు విస్తరించడానికి రూ.21 వేల కోట్ల పైచిలుకు ఖర్చయింది. ఇవన్నీ తన శక్తితో చేసి నిలదొక్కుకుంది తప్పితే ఒక్క రూపాయి కూడా కేంద్రం ఇవ్వలేదు. ఇప్పుడు అదానీని అడ్డుపెట్టుకొని గంగవరం పోర్ట్ నుండి సరఫరా అవ్వాల్సిన ఐరన్ ఓర్‌ను సరఫరా కానివ్వకుండా కుట్ర పన్నుతోంది. వర్కింగ్ క్యాపిటల్ రానివ్వకుండా అడ్డుకుంటోంది. కారణంగా బ్లాస్ట్ ఫర్నేస్-3 మూసివేయాల్సి వచ్చింది. లాభాల్లో ఉన్న ప్లాంట్‌ను అష్టదిగ్బంధనం చేసి నష్టాల పాలుచేసి అమ్మేయాలని కుట్ర పన్నుతున్నది మోడీ ప్రభుత్వం.

ఉపాధి కల్పన కేంద్రంగా విశాఖ స్టీల్ పరిశ్రమ

68 గ్రామాల్లో 16,600 మంది ప్రజానీకం త్యాగాలు చేసి, 22 వేల ఎకరాలు భూమిని స్టీల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చారు. ఈ పరిశ్రమ ప్రారంభంలో నిర్వాసిత కుటుంబాలతో పాటు 7 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చింది. ఇప్పుడు 17,576 మంది పర్మినెంట్, మరో 15,600 మంది కాంట్రాక్ట్ సిబ్బందితో 2014 వరకు ప్రతి ఏడాదీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూనే ఉంది. అనుబంధ పరిశ్రమల్లో మరో రెండు లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి. 3.4 నుండి 7.3 మిలియన్ టన్నులకు విస్తరణ జరిగినప్పుడు అదనంగా 10,000 ఉద్యోగాలు వచ్చాయి. 20 మిలియన్ టన్నుల విస్తరణకు ప్రణాళిక ఉంది. ఇది పూర్తయితే మరో 20 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఉక్కు పరిశ్రమ ఉంది కాబట్టే విభజిత ఆంధ్రప్రదేశ్‌కు విశాఖ ఉపాధి కల్పన కేంద్రంగా మారింది. ఏ ఒక్క ప్రైవేటు ఉక్కు పరిశ్రమలో ఇంతమంది ఉద్యోగులు లేరు. ఇది అమ్మేస్తే ఉన్న ఉద్యోగాలు పోతాయి. కొత్త ఉద్యోగాలు రావు. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ చదువుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు.

మన పరిశ్రమను మనమే కాపాడుకుందాం

దేశానికి, రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ, విద్యార్థులకు ఉపాధి కల్పిస్తూ, దళిత, గిరిజనులకు రిజర్వేషన్లు ఇస్తూ, సొంత గనులు లేకపోయినా ఒడిదుడుకులు ఎదుర్కొంటూ లాభాలు గడించి, రూ. మూడు లక్షల కోట్ల ఆదాయం కలిగిన విశాఖ ఉక్కును కేవలం రూ. 13 వేల కోట్లకు అమ్మకానికి పెట్టడం దేశ ద్రోహం. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తున్నా...అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేనలు మోడీకి భజన చేస్తున్నాయే తప్ప నోరెత్తి ఒక్క మాట అనట్లేదు. మన భవిష్యత్తు కోసం ఫ్యాక్టరీని రక్షించుకోవడానికి, రాష్ట్ర అభివృద్ధి కోసం స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవడానికి ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటం 1000 రోజులుకు చేరుకుంటున్న సందర్భంగా...ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రజా ఉద్యమంగా మార్చడానికి రాష్ట్రంలో విద్యార్థి, యువజన సంఘాలు పూనుకున్నాయి. నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపు నిచ్చాయి. నాటి విద్యార్థుల పోరాట స్ఫూర్తి, ఆ శక్తి తమలో ఉందని నిరూపించబోతున్నాయి. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాద శక్తిని మోడీకి చూపించేందుకు భుజం భుజం కలిపి రాష్ట్ర యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

- ఎన్.అజయ్,
ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థి,
సెల్ : 8790955181

కవిత్వం

నేల లేని వారి పాదాలకు...

పిల్లలు పిల్లలు
పసిపిల్లలు వాళ్ళు
స్త్రీలు స్త్రీలు వాళ్ళు
నిరాయుధులు కదా.
నువ్వెలా విరుచుకుపడుతున్నావో
నీకు తెలుస్తోందా?
యుద్ధం చేస్తున్నానంటు
ఎవరి మీద
నీవు బాంబులు కురిపిస్తున్నావు?
ఇళ్ల మీద, ఆసుపత్రుల పైనా
కుళాయి నీటి గొట్టాలపైన కదా
నువ్వు బాంబులేస్తున్నది.
మరి ఉగ్రవాది ఎవరు
తమ నేల కోసం తెగించి
తిరగబడ్డవారిని బతికుండగానే
నీ సరిహద్దు దాటకుండా
పాశవికంగా హత్య చేసావు.
మీడియా ఇప్పుడు గుడ్డిది కాబట్టి
నువ్ చెబుతున్నదే చూపుతోంది.
నేల లేని వారి పాదాలు
ఎటూ పారిపోలేవని
నీవు నిస్సంకోచంగా
విరుచుకు పడుతున్నావు.
పసిపిల్లలూ స్త్రీలూ
ఒంటరయి వున్నారు కదా
చీకటిగా వున్న ఇళ్లలో
ఆకలి కడుపులతో
గాయాలతో దు:ఖిస్తూ
దిక్కులన్నీ బాంబుల మోతలతో
భయం భయంగా ఉన్నారు కదా.
తెల్ల భాస్వరం బాంబుల
మోతలతో దేహమంతా
కమిలి కళ్ళు కానరాక
ఎటు పారిపోవాలో తెలీక
శిధిలాలలో దుమ్ము
కొట్టుకు పోయిన తమ బతుకును
చూస్తూ వెర్రిగా తిరగబడితే
నువ్వు నిలబడగలవా?

- కెక్యూబ్ వర్మ
సెల్: 9493436277

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి. పంపాల్సిన మెయిల్ : editpageps@gmail.com

కమ్యూనిస్టులతోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం వంతపాడుతోందన్నారు. ఆంధ్రుల పౌరుషాన్ని మోడీ వద్ద ఈ మూడు పార్టీలూ తాకట్టు పెట్టాయని విమర్శించారు. ఎపికి బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంటే పవన్ కల్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గతంలో పాచిపోయిన లడ్డూ అని విమర్శించిన జనసేనానికి ఇప్పుడు ఆ లడ్డూ తీపిగా ఉందా అని ఎద్దేవా చేశారు. ఎంపీలందర్నీ గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికలయ్యాక, బిజెపికి ఎక్కువ సీట్లు రావడం వల్ల తానేమీ చేయలేనంటూ చేతులెత్తేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో అంగన్‌వాడీల కంటే ఎపిలో వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానన్న మాట కూడా తప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం గురించి సుభాషితాలు పలుకుతున్న టిడిపి... మోడీ ప్రభుత్వ అరాచకాల గురించి ప్రశ్నించడం లేదన్నారు. పాలకపార్టీలు బిజెపితో అంటకాగుతున్నంత కాలం రాష్ట్రానికి మేలు జరిగే పరిస్థితి లేదని తెలిపారు. కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినప్పుడే నీతివంతమైన పాలన అందుతుందని చెప్పారు. దేశంలో ఏ ఒక్క కమ్యూనిస్టు ఎంపి, ఎమ్మెల్యేపైనా అవినీతి కేసులు లేవన్నారు. ఎపిలో ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని విమర్శించారు.

ఉద్యోగాల పేరిట మోడీ మోసం : పుణ్యవతి

ఉద్యోగాల పేరిట దేశంలోని యువత, విద్యార్థులను, నిరుద్యోగులను ప్రధాని నరేంద్ర మోడీ మోసం చేశారని కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి విమర్శించారు. అధికారంలోకి రాగానే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు చొప్పున ఇస్తానంటూ ఆశలు రేకెత్తించి ఆచరణలో రెండు వందల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. పైగా, ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడదీశారని విమర్శించారు. ఒక్క రైల్వే శాఖలోనే సుమారు మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయలేదన్నారు. రైల్వేలో ప్రయివేటీకరణ విధానాల వల్ల ప్రయాణికులకు భద్రత, పరిశుభ్రత కొరవడ్డాయన్నారు. తరచూ రైలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఈ ఘటనల్లో సాధారణ ప్రజానీకం ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 67 శాతం ప్రజానీకం రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రధాని మోడీ మాత్రం మంచి రోజులొచ్చేశాయంటూ మాయమాటలు చెప్తున్నారని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు పనికి తగ్గవేతనం ఇవ్వడం లేదన్నారు. వారికి గత ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన బిజెపి... సాగు ఖర్చులు పెరిగేలా చేసిందని, గిట్టుబాటు ధరలు, మార్కెట్ సదుపాయం లేకుండా రైతులను మోసగించిందని విమర్శించారు. యాత్రలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, ఎ.అశోక్, మన్యం, విజయనగరం జిల్లాల సిపిఎం కార్యదర్శులు రెడ్డి వేణు, తమ్మినేని సూర్యనారాయణ ప్రసంగించారు. యాత్రలో సిపిఎం నాయకులకు ప్రజలు ఎక్కడిక్కడ ఘన స్వాగతం పలికారు. హారతిపట్టి తిలకం దిద్దారు. తమ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలంటూ స్కీమ్ వర్కర్లు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు యాత్ర రథసారథి శ్రీనివాసరావుకు వినతిపత్రాలు అందజేశారు.

మక్కువలో చంకన చంటిబిడ్డలతో సభకు హాజరైన గిరిజన మహిళలు

ఆన్‌లైన్‌లో అమ్మకానికి 81.5 కోట్ల మంది భారతీయుల వివరాలు

న్యూఢిల్లీ : 81.5 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత వివరాలను ఇటీవల డార్క్ వెబ్ ఫోరంలో అమ్మకానికి ఉంచినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లోని కొని మీడియా సంస్థల కథనాల ప్రకారం.. కోట్లాది మంది భారతీయుల వివరాలు ఉన్న లింక్‌ను అమెరికాకు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ రెసెక్యూరిటీ వెల్లంచింది. అక్టోబర్ ప్రారంభంలోనే వివరాలు అమ్మకానికి ఉంచినట్లు తెలిపింది. అమ్మకానికి ఉంచిన వ్యక్తిగత వివరాల్లో ఆధార్ సంఖ్య, పాస్‌పోర్ట్, పేర్లు, ఫోన్ నంబర్లు, తాత్కాలిక, శాశ్వత చిరునామాలు.. వంటి వివరాలు ఉన్నాయి. పిడబ్ల్యూఎన్ 0001 అనే పేరుతో హ్యాకర్ ఈ వివరాలను అమ్మకానికి ఉంచాడు.

రెసెక్యూరిటీకి చెందిన విచారణ విభాగం హంటర్ విక్రేతను సంప్రదించగా.. మొత్తం డేటా సెట్‌ను 80 వేల డాలర్లకు విక్రయిస్తానని తెలిపాడు. ఈ వివరాలను హ్యాకర్ ఎలా పొందాడో అనే విషయాన్ని రెసెక్యూరిటీ వెల్లడించలేదు. దేశంలో అత్యున్నత వైద్య సంస్థ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) నుంచి హ్యాకర్ ఈ డేటాబేస్‌ను చోరీ చేసి ఉంటాడని ఊహాగానాలు వెల్లడవుతున్నాయి. కోట్లాది మంది భారతీయులు వ్యక్తిగత వివరాలు ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంచడంపై ఉన్నతస్థాయి అధికారులు అప్రమత్తమయ్యారని మీడియా నివేదికలు తెలిపాయి. సిబిఐ దీనిపై దర్యాప్తు ప్రారంభించే అవకాశముందని పేర్కొన్నాయి. మీడియాలో వస్తున్న కథనాలను నిర్ధారించడానికి లేదా తిరస్కరించడానికి ఐసిఎంఆర్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిరాకరించాయి. ఐసిఎంఆర్‌ను సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాదిలోనే ఐసిఎంఆర్ సర్వర్‌లోకి వెళ్లడానికి హ్యాకర్లు ఆరు వేల సార్లు ప్రయత్నించారు. దీంతో డేటా లీక్‌లను నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఐసిఎంఆర్‌ను దర్యాప్తు సంస్థలు కోరాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

ప్రాంతీయ కార్యాలయము, మచిలీపట్నం.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 08-11-2023, బుధవారం, సా॥ 4.00 గంటలకు బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		చిన్నాపురం బ్రాంచి	
1.	078330100138726	**గోవాడ కృష్ణ,** తండ్రి : శ్రీరాములు, డి.నెం. 9-4, అంబేద్కర్ విగ్రహం దగ్గర, చిన్నాపురం, కృష్ణ, ఎపి.	64.00
		పునాదిపాడు బ్రాంచి	
1.	090416630000070	**మశిముక్కి నాగరాజు,** తండ్రి : మశిముక్కు గంగరాజు, 3 12ఎ, ఎ.ఇ.సి.హెచ్. రోడ్డు, పునాదిపాడు, కృష్ణా - 521151, ఎపి	20.00
		జవ్వారుపేట బ్రాంచి	
1.	027216540000555	**సయ్యద్ మౌలాలి,** 5 385 నూరుద్దీన్ పేట, మచిలీపట్నం - 520001, ఎపి	22.00
		ఈడుపుగల్లు బ్రాంచి	
1.	274616540000943	**దరిసిన విజయలక్ష్మి,** భర్త : దరిసిని సురేష్, హెచ్.నెం. 3-161, సాయి నగర్ కట్ట, గోశాల,పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా.	4.40
2.	274616630000042		4.00
		పోరంకి బ్రాంచి	
1.	330006540218040	**షేక్ ఖాజాబీ,** భర్త : మాభు సుభాని, డి.నెం. 4-127, కార్మికనగర్ కట్ట, తాడిగడప - 521137	22.20
2.	330006540218134		10.00
3.	330006540213820	**అంగిరేకుల శంకరరావు,** తండ్రి :భద్రాచలం, డి.నెం. 2 117, మసీదు వీధి, కానూరు, పెనమలూరు మండలం - 520007, ఎపి	24.00
4.	330006540219122	**మసిముక్కి నాగరాజు,** తండ్రి : మసిముక్కి గంగరాజు, 3 12ఎ, ఎ.ఇ.సి.హెచ్. రోడ్డు, పునాదిపాడు, కృష్ణ - 521151, ఎపి.	37.70
5.	330006540221127	**నెక్కెలపూడి పద్మలత,** తండ్రి : శ్రీనివాసరావు, డోర్ నెం. 1 127, వాటర్ ట్యాంక్ దగ్గర, తాడిగడప, కృష్ణ - 521151, ఎపి	63.00
6.	330006540215377	**వనుకూరు రజిని,** తండ్రి : చిన్న, డోర్ నెం. 4 165, పెదపులిపాక, కృష్ణ - 521137, ఎపి.	3.50

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు **రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. **2)** వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. **3)** ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు కాపీలను సమకూర్చవలెను.

ది. 31-10-2023 **సం/- అధీకృత అధికారి**

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష నేతలపై నిఘా..!

లాంటివి, దాచడానికి ఏమీ లేదు. అయినా, నేను ఉపయోగించే ఫోన్‌ను దొంగచాటుగా యాక్సెస్ చేసి, నా పరికరాలలో కొంత సమాచారాన్ని చొప్పించి, కుట్టకథలను ప్రచారంలో పెట్టి వాటి ఆధారంగా నన్ను దోషిగా చిత్రించాలనేది వారి ఉద్దేశం కాబోలు.. మీ సారథ్యంలోని ఈ ప్రభుత్వం కేంద్ర ఏజెన్సీలను స్థూలంగా దుర్వినియోగం చేస్తున్నందున, అలాంటి అవకాశం ఉంది" అని తెలిపారు. "ప్రధానమంత్రిగా మీరు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు భారత రాజ్యాంగాన్ని పరి రక్షిస్తామని హామీ ఇచ్చారు. దానికి బదులుగా, ప్రజాస్వామ్యం, పౌరుల ప్రజాతంత్ర హక్కులు మొత్తంగా ధ్వంసం చేయబడుతున్నాయి.. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని ఆ లేఖలో ఏచూరి పేర్కొన్నారు.

నా ఫోన్ కూడా తీసుకోండి, భయపడేది లేదు: రాహుల్ గాంధీ

ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం భగ్గుమనడంతో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "ఎన్ని ఫోన్లు ట్యాపింగ్ చేయాలనుకుంటే అన్ని ఫోన్లు ట్యాప్ చేయండి. నా ఫోన్ కూడా తీసుకోండి, భయపడేది లేదు" అని అన్నారు. దేశంలోని పలువురు ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేశారని, వారికి యాపిల్ సంస్థ నుంచి అలర్డ్ మెసేజ్‌లు కూడా వచ్చాయని అన్నారు. మంగళవారం నాడిక్కడ ఎఐసిసి ప్రధాన కార్యాలయంతో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "మీరు ఎన్ని ఫోన్లు హ్యాకింగ్ చేయాలని అనుకుంటారో అన్నీ చేయండి. నా ఫోన్ కూడా తీసుకోండి. నేను భయపడను. ఇది నేరగాళ్లు, దొంగలు చేసే పని. మా కార్యాలయానికి చెందిన అనేక మందికి ఈ మెసేజ్‌లు వచ్చాయి. కేసీ వేణుగోపాల్, సుప్రియ, పవన్ ఖేరకు కూడా మెసేజ్‌లు వచ్చాయి. వాళ్లు (బిజెపి) దేశంలోని యువత దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రాహుల్ అన్నారు. అదానీ అంశాన్ని రాహుల్ ప్రస్తావిస్తూ, గతంలో ప్రధాని మోడీని నెంబర్ 1గా, అదానీని నెంబర్ 2గా, అమిత్ షాను నెంబర్ 3గా తాను చెప్పేవాడినని, అయితే అది సరికాదని అన్నారు. అదానీ నెంబర్ 1, మోడీ నెంబర్ 2, అమిత్ షా నెంబర్ 3 అని పేర్కొన్నారు. అదానీ తప్పించుకోలేరని, డిస్ట్రాక్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని ఆయన అన్నారు. ఇది 'అదానీ సర్కార్' అంటూ రాహుల్ అభివర్ణించారు. "ఇది ఆసక్తికరమైన సమస్య. నాదగ్గర కొన్ని ఐడియాలు ఉన్నాయి. టైము వచ్చినప్పుడు అదానీ ప్రభుత్వాన్ని తొలగించి చూపిస్తాం. దేశంలో అదానీ మోనపలైజేషన్ నడుస్తోంది. బీజేపీ ఆర్థిక వ్యవస్థ ఆయనతో (అదానీ) నేరుగా ముడిపడి ఉంది" అని రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా మాట్లాడుతూ, ఇండియా ఫోరమ్ నేతల ఫోన్లను హ్యాక్ చేసేందుకు కేంద్రం యత్నిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా తనకు యాపిల్ నుంచి అలర్ట్ మెసేజ్‌లు వచ్చినట్టు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.. ఇతర ఎంపీల మాదిరిగానే థరూర్ కూడా హోం మంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయాలను ట్యాగ్ చేశారు. ఆరోపించిన హ్యాకింగ్ బిడ్‌పై విచారణకు పిలుపునిచ్చారు. మరో కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు. "డియర్ మోడీ సర్కార్. మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు?" అని రాసుకొచ్చారు. ఈ హ్యాకింగ్ దేశ ప్రజలపై దాడి అని ఆప్ రాజ్యసభ ఎంపీ చద్దా సుదీర్ఘమైన నోటును పోస్ట్ చేశారు. "ప్రతి భారతీయుడు ఆందోళన చెందాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ రోజు నేను, రేపు అది మీరు కావచ్చు" అని పేర్కొన్నారు. అయితే ప్రతిపక్ష నాయకుల ఆరోపణలపె బిజెపి ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం తమ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేస్తూ, పలువురు సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పుకొచ్చారు. యాపిల్ నుంచి స్పష్టత వచ్చేవరకు వారు ఎందుకు వేచి చూడలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్:U65923K12010PIC039179

నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సుర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు కంపెనీ నుండి వారి ద్వారా పొందిన అసలు మరియు రుణ సౌకర్యం యొక్క వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13 (2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద వారికి తేదిన నోటీసు జారీ చేయబడింది, దిగువ లెక్కించిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతుంది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఎల్ఎఎన్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం బకాయిలు
1	జటిపిటి భవాని, జటిపిటి ఏడుకొండలు/ **MHL00310009938/** విజయవాడ	ఆర్.ఎస్.నం.293/1, ఆర్.ఎస్.నం.293/1 మూల్యాంకనం నం.6443 డో.నం.37/171 సత్యమ్మ తల్లి గుడి వద్ద కొండపల్లి ఇబ్రహీంపట్నం, సత్యమ్మతల్లి గుడి వద్ద, పి.ఓ. కొండపల్లి, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్ : 521228	15-10-2023	16-10-2023 & Rs. 4,69,053/-

పై రుణగ్రహీత/లు సలహా ఏమనగా నోటీసు U/S. 13(2) జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించవలెను, విఫలమైనయెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న తేదిన నోటీసు U/S. 13(2) యొక్క జారీ తేది నుండి 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.

తేది: 1 నవంబర్, 2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, పోడుభూముల చట్టం అమలు చేయకపోవడంపై మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు వివరించారు. ముంపు ప్రాంతాలు కాబట్టి పోడు భూములకు పదేళ్లగా పట్టాలు ఇవ్వడం లేదని, పట్టాలు లేవని పరిహారమూ ఇవ్వడం లేదని మంత్రికి తెలిపామన్నారు. అలాగే ఉపాధిహామీ పథకం అమలు చేయడం లేదని, 2017 కటాఫ్ డేట్ పెట్టడం వల్ల 18 ఏళ్లు నిండినటువంటి వారికి నష్టపరిహారమూ ఇవ్వడం లేదని తెలిపారు. దీనికి స్పందించిన మంత్రి పోడు భూములపై చర్చించి సమస్యను పరిష్కారం చేయాలని అక్కడ నుండే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారని పేర్కొన్నారు. అలాగే నిర్వాసితుల కమిటీల్లో నిర్వాసితులు కూడా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లో సౌకర్యాల గురించి ముంపు ప్రాంత ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో స్వయంగా పాల్గొన్న బి కిరణ్, టి నాగమణి మంత్రికి వివరించారు. గిరిజన నాయకులు చెప్పే ప్రతి విషయాన్నీ అనువాదం చేయించుకుని మంత్రి ఆసక్తిగా విన్నారని వెంకట్ వివరించారు. గిరిజనులకు జరుగుతున్న నష్టంపై సానుకూలంగా స్పందించారని, ప్రాజెక్టుల కోసం త్యాగాలు చేస్తున్న గిరిజనులకు జరిగే అన్యాయాలపై మంత్రి కూడా ఏకీభావం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. తన పరిధిలో సాధ్యమైనంత న్యాయం చేస్తానని, ఇచ్చిన వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

రాజకీయ ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్నారు

- గవర్నర్ రవి తీరుపై తమిళనాడు పిటీషన్

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఆమోదించిన కీలకమైన బిల్లులను పరిశీలించి, ఆమోదించడంలో విఫలమై.. రోజువారీ పాలనకు ఆటంకం కలిగిస్తూ 'రాజ్యాంగ ప్రతిష్టంభన' సృష్టించినందుకు గవర్నర్ ఆర్ఎన్ రవిపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి 'రాజకీయ ప్రత్యర్థి'గా గవర్నర్ రవి తనను తాను వ్యక్తం చేసుకుంటున్నారని పిటిషన్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. 'రిమిషన్ ఉత్తర్వులు, రోజువారీ ఫైళ్లు, అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు, నియామక ఉత్తర్వులను ఆమోదించడం, అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై సంతకాలు చేయకపోవడం, అవినీతికి పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యేలపై సిబిఐ విచారణకు అనుమతించకపోవడం మొత్తం పరిపాలను స్థంభింపజేస్తోంది.

రాష్ట్ర పరిపాలనకు సహకరించకుండా శత్రుపూరిత వైఖరిని సృష్టిస్తోంది' అని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు పి. విల్సన్, శబరీష్ సుబ్రమణియన్ ఈ పిటీషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. రాజ్యాంగ ఆదేశాలను పాటించడంలో గవర్నర్ నిర్లక్ష్యం, ఆలస్యం, వైఫల్యాన్ని చట్టవిరుద్ధంగానూ, ఏకపక్షంగానూ ప్రకటించాలని తమిళనాడు ప్రభుత్వం తన పిటీషన్‌లో విజ్ఞప్తి చేసింది.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్", సి54 & సి55, సూపర్ బి-4, తిరువికా ఇండ్రస్టీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.
బ్రాంచ్ చిరునామా: 9-11-5-ఏ, 1వ అంతస్తు, మహమ్మద్ మోహిద్దీన్ ముంతాజ్ మాన్షన్, ఆరుండెల్‌పేట్, నరసరావుపేట్, గుంటూరు జిల్లా-522601

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ ద్యూచే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

క్ర. సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తాలు
	రుణ ఖాతా నెం.లు :-X0HERAO00003446431		
1.	**ప్రసాద్ మేకపోతుల (దరఖాస్తుదారు),** డోర్ నెం.25-251, గౌడపాలెం,చిలకలూరిపేట, గుంటూరు, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్-522616. **రమణ మేకపోతుల (సహ-దరఖాస్తుదారు),** డోర్ నెం.25-251, గౌడపాలెం, చిలకలూరిపేట, గుంటూరు, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్-522616. **విజయదుర్గా వెజిటేబుల్స్ మార్చంట్స్ (సహ-దరఖాస్తుదారు),** షాప్ నెం.168, చంద్రమౌళి మార్కెట్, చిలకలూరిపేట, గుంటూరు, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్-522616.	Rs. 15,00,000/-	13-10-2023 & 13-10-2023 నాటికి రూ.20,61,228/- దానిపై వడ్డీతోసహా
	ఆస్తి యొక్క షెడ్యూలు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రార్, చిలకలూరిపేట సబ్-రిజిస్ట్రార్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం, సర్వే నెం.63/ఏ, బ్లాక్ నెం.25, డోర్ నెం.25-251, 25-252 వద్దగల 550చ.అ.ల నిర్మితమైన ఏరియా విస్తీర్ణపు ఆర్.సి.సితో 90.22చ.గ.ల విస్తీర్ణపు ఇల్లు, చిలకలూరిపేట్ సబ్-రిజిస్ట్రీ (ఎస్.ఆర్.ఓ) వద్ద రిజిష్టర్డుగల రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ పత్రం నెం.881/2020 తేది.10-02-2020 ద్వారా దానిని కొనుగోలుచేశారు మరియు ఇంటి **సరిహద్దులు: తూర్పు:** బజార్ 28 అ.లు, **దక్షిణం:** దాసరి శ్రీను ఇల్లు 29 అ.లు, **పడమర:** కుందల రమణ మొ॥నవి, సైటు 28 అ.లు, **ఉత్తరం:** తాళ్లబటి వెంకటేశ్వర్లు ఇల్లు 29 అ.లు.		

తేది: 01-11-2023
ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HLAPVJW00289129 1. మిత్ర మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2. మాగంటి చంద్రమౌళి 3. మాగంటి సుబ్రహ్మణ్యం 4. మాగంటి మధుసూదన శర్మ 5. మిత్ర గ్యారేజ్ ప్రైవేట్ లిమిటెడ్ (కార్పొరేట్ గ్యారంటార్)	డోర్ నం. 54-20/7-2, ఆర్.ఎస్. నం. 450, ప్లాట్ నం. 6, మున్సిపల్ వార్డు నం. 31, పాత ఎసెస్‌మెంట్ నం. 40808/1, కొత్త ఎసెస్‌మెంట్ నం. 276931, డైరీ కాలనీ, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, గుణదల, కృష్ణా జిల్లా, విజయవాడ - 520004, ఆంధ్రప్రదేశ్.	04.10.2023	18.10.2023 నాటికి రూ. 4,19,87,261.07/- (నాలుగు కోట్ల పందొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీ కరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్నీ చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, ''బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్‌డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్‌డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్‌డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి.''

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్‌డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్‌డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

స్థలం : విజయవాడ

ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున,
అధీకృత అధికారి

పబ్లిక్ నోటీసు

ICICI Bank | **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేర్లు (లోన్ ఎకౌంట్ నెంబరు) మరియు చిరునామా	సెక్యూర్డ్ అసెట్స్/అమలు చేయబడిన అసెట్స్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	లంక చిన్నపురెడ్డి/లంక కృష్ణారెడ్డి/లంక శ్రీగీత/ క్యూటిఆర్ నం.146/1, డొగ్ర, ఫార్మ్ మీరుట్ మీరుట్ ఉత్తర్‌ప్రదేశ్ మీరుట్-250001/ **LBGTR00006314944/ TBGTR00006308808**	బాపట్ల, చీరాల మండలం, రామకృష్ణాపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, బ్లాక్ నం.10 వద్ద ఉన్న సర్వే నం.334/5లో లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కవర్ చేయబడిన మొత్తం ఆ ఇంటి నం.10-54 మూల్యాంకనం నం.1008022515, నిర్మించిన ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 200.00 చ.అ.లు. మరియు నిర్మించబడిన ప్లింత్ ఏరియా ఒకటవ అంతస్తు 430.00 చ.అ.లు. మొత్తం బిల్డప్ ఏరియా 630.00 చ.అ.లు. స్థలం కొలిచే 70.00 చ.గ.లు. లేదా 58.52 చ.మీ.లు. కొలిచే ఏరియా 70 చ.గ.లు. ఉత్తరం: అంజలి ప్రదేశం, దక్షిణం: 30'-00 అ.లు. పంచాయతీ రోడ్డు, తూర్పు: 21'-00 అ.లు. పంచాయతీ రోడ్డు, పడమర: బుర్ర శ్రీను ప్రదేశం.	16.09.2023 Rs. 13,37,690.00/-	10/06/ 2023
2.	నక్కల గుదరు/నక్కల శ్రీవాణి/చింతపల్లి, 5వ బటాలియన్ ఎఎస్‌పి క్యాంప్ నరిసీపట్నం, విశాఖపట్నం, విజయనగరం విశాఖపట్నం-531111/ **LBGTR00006071995/ LBGTR00006073558/ LBGTR00006084544**	గుంటూరు జిల్లా, పాత గుంటూరు గ్రామం మరియు మున్సిపల్ కార్పొరేషన్, ఎదవుల బజార్ లైన్ (2/10) వద్ద ఉన్న సర్వే నం.677/సి లో లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కవర్‌చేయబడిన మొత్తం ఆ ఇంటి బేరింగ్ నం.16-30-472 (పాత హౌ.నం.16-30-63) మూల్యాంకనం నం.23600/216, కొలిచే 150 చ.గ.లు. లేదా 125.42 చ.మీ.లు. కొలిచే ఏరియా 150 చ.గ.లు. ఉత్తరం : 30'-00 అ.లు. వెడల్పు రోడ్డు, దక్షిణం: వినుకొండ శ్రీనివాసరావు ఇల్లు, తూర్పు: కొండ నాగరాజు ఇల్లు, పడమర: అంగిరేకుల వెంకటేశ్వర్లు ఇల్లు.	16.09.2023 Rs. 50,14,906.00/-	04/07/ 2023

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 1 నవంబర్, 2023
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Bank | **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేర్లు (లోన్ ఎకౌంట్ నెంబరు) మరియు చిరునామా	సెక్యూర్డ్ అసెట్స్/అమలు చేయబడిన అసెట్స్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	జ్యోతి ఇండస్ట్రీస్. ప్రొప్రైటర్ జ్యోతి ప్రసాద్ అండె మరియు లలితా అండె ద్వారా ప్రాతినిధ్యం/12-8-53బి, వడ్డారి వారి వీధి, కొత్తపేట మంగళాభాయ్ లైన్ గుంటూరు-522001/630705501637	లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరణ ప్రకారం కవర్ చేయబడిన గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, మంగళగిరి మండలం, నవులూరు శివారు, ఎర్రబాలెం గ్రామ పంచాయతీ ఏరియా, నవులూరు గ్రామం, ఎస్‌వై నం.780/1 కవర్‌చేయబడిన విస్తీర్ణం ఎసి.5.71 సెంట్లు మరియు అదే ప్లాట్లు గా విభజించబడింది మరియు బయటకు ప్లాట్ బేరింగ్ నంలు. 48 మరియు 49, యెర్రబాలెం గ్రామం డో నం.11-119/2, పాత మూల్యాంకనం నం.1624, ప్రస్తుత మూల్యాంకనం నం.2539, కవర్ చేయబడిన సైట్ విస్తీర్ణం 193.6 చ.గ.లు తో పాటు ఆర్.సి.సి. దాబా ఇల్లు మరియు హద్దులు (కొలిచే ఏరియా ఎసి.5.71 సెట్లు, హద్దులు: ఉత్తరం: రైల్వే బూబమ్మ కు చెందిన ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, తూర్పు: షేక్ అబ్దుల్లా కు చెందిన ఇంటి సైట్, పడమర: పంచాయతీ రోడ్డు.	09-09-2023/ Rs. 28,23,145.00/-	03/07/ 2023
2.	నివేథ్ కార్స్, ప్రొప్రైటర్ హరికృష్ణా అరకల, బేబి లక్ష్మీ అరకల మరియు హైమావతీ అరకల ద్వారా ప్రాతినిధ్యం/డో నం.6-777/2బి, డాంగేనగర్, జగ్గయ్యపేట, జగ్గ మండలం, కృష్ణా, విజయవాడ-521175/179705005035.	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరణ ప్రకారం డో నం.170 లో ఉన్న విస్తీర్ణం ఎసి.0.05 సెంట్లు కవర్ చేయబడిన, (టాక్స్ డిమాండ్ నోటీసు ప్రకారం డో నం.6-777/2బి, బ్లాక్ నం.06, రెవెన్యూ వార్డ్ నం.06, మూల్యాంకనం నం. 1069006360, పాత మూల్యాంకనం నం.6423 యొక్క దుర్గా నగర్) యొక్క జగ్గయ్యపేట రున్సిపాలిటీ మరియు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ యొక్క అధికార పరిధిలో ఉన్న హైమావతి, బర్త.రాజేశ్వరరావు యొక్క స్వాధీనత క్రింద ప్రస్తుతం. డాక్యుమెంట్ నం.1231/2013 లో హద్దులు. (కొలిచే ఏరియా 0.05 సెంట్లు హద్దులు: ఉత్తరం: 90 అ.ల రోడ్డు, దక్షిణం: 90 అ.ల అరెపల్లి వీర రాఘవులు, తూర్పు: వీర్లా బాల రాజు యొక్క సైట్, 50 అ.లు, పడమర: 55 1/2 అ.ల రోడ్డు.	11-09-2023/ Rs. 18,40,756.00/-	14/07/ 2023
3.	పివిఆర్ ఫర్నిచర్స్ మరియు హోమ్ నీడ్స్, ప్రొప్రైటర్ నాగ రాజు పి మరియు కృష్ణా కుమారి పైలా ద్వారా ప్రాతినిధ్యం/20-73 రెవెన్యూ వార్డ్ మెయిన్ రోడ్డు, కృష్ణా, విజయవాడ-521201/198205005029	ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ యొక్క అధికార పరిధిలో ఉన్న నూజివీడు మున్సిపాలిటీ యొక్క (డింఢీనగర్, రెవెన్యూ వార్డ్ నం.9, మూల్యాంకనం నం.1071002402, డో నం.9-183 ట్యాక్స్ రసీదా ప్రకారం) ఆర్.ఎస్ నం.136 లో ఉన్న బేరింగ్ డో నం.9-183 తో విస్తీర్ణం 165.66 చ.గ.లు మరియు 153.10 చ.గ.లు మరియు ప్రస్తుతం పైలీ నాగరాజు తండ్రి.రమేష్ యొక్క స్వాధీనత క్రింద డాక్యుమెంట్ నం.3580/202 లో హద్దులు: 165.66 చ.గ.లు కొరకు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: అల్లూరీ గోంవిందం యొక్క ఆస్తి, పడమర: పసుపులేటి సరోజిని యొక్క ఆస్తి మరియు ఇతరులది, ఉత్తరం: పైలీ రాంబాబు యొక్క ఆస్తి, 153.10 చ.గ.లు కొరకు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: పైలీ నాగరాజు యొక్క ఆస్తి, పడమర: పసుపులేటి సరోజిని యొక్క ఆస్తి మరియు ఇతరులది, ఉత్తరం: పైలీ దుర్గా ప్రసాద్ యొక్క ఆస్తి.	11-09-2023/ Rs. 18,35,583.00/-	20/07/ 2023
4.	ఎమ్‌విఎస్ అసోసియేట్స్, ప్రొప్రైటర్ వెంకట సుజాత మాచర్లా మరియు వెంకట శివ బ్రహ్మయ్య మాచర్లా ద్వారా ప్రతినిధ్యం/డో నం.5-8-96, సూర్యా ఎస్టేట్స్, గుంటూరు-522006, 438005000437.	కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు, ఎన్‌కేపాడు గ్రామపంచాయతీ వద్ద ఉన్న మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ డో నం.11-25 తో శ్రీ లేఖ ప్లాజా గా పిలావబడుతున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ లో సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.ఓ.ఎఫ్.నం.1, గ్రౌండ్ ఫ్లోర్ తో కలిగి ఉన్న ప్లింత్ ఏరియా 720.0 చ.మీ.లు కామన్ ఏరియా తో సహా 100.0 చ.మీ.లు తో అవిభక్త 33.88 చ.గ.లు లేదా 28.328 చ.మీ.లు, బయటకు 338.8 చ.గ.లు లేదా 283.28 చ.మీ.లు, విజయవాడ సబ్ రిజిస్ట్రీ యొక్క అధికార పరిధిలో ఉన్న ప్రస్తుతం మాచర్లా వెంకట శివ బ్రహ్మయ్య తండ్రి.వెంకట సుబ్రహ్మణ్యం యొక్క స్వాధీనత క్రింద కవర్ చేయబడిన డాక్యుమెంట్ నం.4915/2011 క్రింద హద్దులు. సైట్ సరిహద్దులు: తూర్పు: అరవపల్లి రామ తులసమ్మ యొక్క ఆస్తి, దక్షిణం: పెర్నీ వీర వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: కంటమనేని అరవింద యొక్క ఆస్తి, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టూ స్కై, దక్షిణం: ఓపెన్ టూ స్కై, పడమర: మెట్ల కేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టూ స్కై	27-09-2023/ Rs. 15,44,426.00/-	14/08/ 2022
5.	కీర్తి ఇంజినీరింగ్ వర్క్స్, ప్రొప్రైటర్ శ్రీధర్ డి, లీలా శిల్పా మరియు చంద్రరావు దాసరీ ద్వారా ప్రాతినిధ్యం/10-2-20, సాంబశివపేట, 2వ లైన్, గుంటూరు, గుంటూరు-522001/ 630705028395.	గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో, గుంటూరు సిటీ, నెహ్రూ నగర్ లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క లేదా పార్శిల్, 1వ లైన్ బేరింగ్ డో నం.215/ఏ1, ఎసి.3-05 సెంట్లు యొక్క గుంటూరు గ్రామం, మున్సిపల్ వార్డ్ నం.5, కొత్త వార్డ్ నం.7, ప్రస్తుత వార్డ్ నం.12, బ్లాక్ నం.1, టి.ఎస్ నం.13/2, ఏదైతే ఆస్తి విస్తీర్ణం 194.4 చ.గ.లు, మున్సిపల్ డో నం.8-10-296/ఎ తో, టైల్డ్ ఇంటి యొక్క మూల్యాంకనం నం.16014/01 ఉన్న హద్దులు: తూర్పు: జల్లెడ ప్రసాదరావు నడవడం కొరకు దక్షిణం వైపు 5 అ.ల వెడల్పు రోడ్డు, 63'9", దక్షిణం: జల్లెడ ప్రసాదరావు కు చెందిన ఆస్తి, 26'8", పడమర: అరుమల్లా నాగరత్నమ్మా కు చెందిన ఆస్తి, 65'6", ఉత్తరం: మున్సిపల్ బజార్, 27'6", 3 గదులు, ముందు మరియు వెనుక వైపు వరండా, లెట్రిన్స్, మున్సిపల్ నీళ్ల పైపులు, 2 విద్యుత్ సేవల కనెక్షన్ ల తో 2 మీ.లు తో టైల్డ్ ఇల్లు ఏదైతే సైట్ ఈ సరిహద్దుల తో విస్తీర్ణం 194-4 చ.గ.లు లేదా 162.20 చ.మీ.లు.	'27-09-2023/ Rs. 21,18,096.00/-	'20/02/ 2023
6.	శ్రీనివాస ఆక్వా ట్రెడర్స్, ప్రొప్రైటర్ కన్నా రాజేశ్వర రావు మరియు కన్నా నీరీషా ద్వారా ప్రాతినిధ్యం/4-98 మెయిన్ రోడ్డు, సాయి బాబా గుడి వద్ద, నాగయలంకా, విజయవాడ-521120/400105500226.	ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, అవనిగడ్డా సబ్ రిజిస్ట్రర్ యొక్క అధికార పరిధిలో, నాగయలంకా మండలం, మరియు నాగయలంకా గ్రామపంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.100-1 లో ఉన్న డో నం.3-153 దగ్గరలో "రాగ దత్తా నిధీ రెసిడెన్సీ" గా పిలువబడుతున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ లో మొత్తం ఆ ఫ్లాట్ నం.203, 1వ అంతస్తు లో కలిగి ఉన్న ప్లింత్ ఏరియా 1004 చ.అ.లు, కామన్ ఏరియా తో సహా 150 చ.అ.లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100.0 చ.అ.లు తో అవిభక్త వాటా 43.41 చ.గ.లు బయటకు 521 చ.గ.లు. ప్రస్తుతం కన్నా రాజేశ్వరరావు యొక్క స్వాధీనత క్రింద డాక్యుమెంట్ నం.3098/2021 ద్వారా కవర్‌చేయబడిన క్రింద హద్దులు. స్థలం సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పోతరాజు కామేశ్వర శర్మా మరియు ఉప్పులూరి శ్రీహరి రావు యొక్క సైట్ మరియు ఇతరులది, పడమర: సిస్టా వెంకట సుబ్రహ్మణ్యం యొక్క సైట్, ఉత్తరం: రొయ్యూరు లక్ష్మీ కనక దుర్గా యొక్క సైట్, నౌడూరి లలీతా కుమారి, పావులూరి సుగుణ కుమారి షాప్ సరిహద్దులు: తూర్పు: సొంత కారిడార్, దక్షిణం: ఓపెన్ టూ స్కై, పడమర: ఫ్లాట్ నం.204, ఉత్తరం: కామాన్ కారిడార్	27-09-2023/ Rs. 20,79,066.00/-	05/04/ 2023

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 01 నవంబర్, 2023
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

కాకి కథలు



లెక్కల మాస్టారు ఎనిమిదో తరగతిలోకి ప్రవేశించారు. ముందు రోజు ఇచ్చిన లెక్కల గురించి వాకబు చేశారు. కొంతమంది చేశారు. కొంతమంది చేయలేదు. లెక్కలు చేయని విద్యార్థులను ఒక్కొక్కరిని ఎందుకు చేయలేదో అడిగి తెలుసుకుంటున్నారు. పిల్లలంతా రకరకాల కారణాలు చెప్పారు. మాస్టారుకు కోపం వచ్చింది. చెప్పిన కారణాలే చెప్పడంతో విసుగు వచ్చింది. ఓపిక నశించి మీ కాకి కథలు నా దగ్గర చెప్పొద్దు.' అని హెచ్చరించారు.

ఓ విద్యార్థి లేచి 'సార్, కాకి కథలు అంటే ఏమిటి?' అని అడిగాడు.'కాకి కథలు' అనే నానుడి జనం వాడుక నుండి వచ్చిన పదం. సరైన జవాబు చెప్పకుండా లేనిపోని కారణాలు ఆపాదిస్తూ తప్పించుకోవడాన్ని అంటే పరోక్షంగా అబద్ధాలు చెప్పడం అని అర్థం' అని చెబుతూ పిల్లలకు మాస్టారు ఓ కథ కూడా చెప్పారు. "పూర్వకాలంలో మొగల్ రాజు అక్బర్ ఉండేవాడు. ఆయన వద్ద బీర్బల్ అనే తెలివైన మంత్రి ఉండేవాడు. బీర్బల్ చాలా చాకచక్యంగా సమయస్ఫూర్తితో సమాధానాలు చెప్పేవాడు. తన శక్తియుక్తులతో రాజుని మెప్పించేవాడు. ఒకరోజు అక్బర్‌కు ఒక సందేహం కలిగింది. అదేమిటంటే రాజ్యంలో మొత్తం ఎన్ని కాకులు ఉంటాయో సరైన సమాధానం చెప్పమని అడిగాడు. బీర్బల్ వెంటనే ఏమాత్రం తడుముకోకుండా లక్షా 60 వేల కాకులు ఉంటాయని టక్కున చెప్పాడు. రాజుకు ఆశ్చర్యం వేసింది. కాకులను లెక్కపెట్టకుండా లెక్కను అంత కరెక్ట్‌గా ఎలా చెప్పావు అని బీర్బల్‌ని అడిగాడు. 'కావాలంటే మీరు లెక్క పెట్టుకోవచ్చు' అని బీర్బల్ సమాధానం చెప్పాడు. 'ఒకవేళ నీ లెక్కకు ఎక్కువ ఉన్న తక్కువ ఉన్న నీవు ఓడిపోయినట్లే కదా!' అని అక్బర్ అన్నాడు. 'దానిదేముంది. ఒకవేళ ఎక్కువగా ఉంటే వేరే రాజ్యం కాకులు వచ్చి చేరవచ్చు. తక్కువగా ఉంటే మన రాజ్యం కాకులే వేరే రాజ్యంలో వున్న చుట్టాల ఇంటికి వెళ్ళిపోవచ్చు' అని సమర్థించుకుంటూ చమత్కారంగా చెప్పాడు బీర్బల్. ఆ సమాధానం విన్న అక్బర్‌కి నవ్వొచ్చింది. ఇలా సరైన కారణాలు లేకుండా వంకలు చెబుతున్నప్పుడు 'కాకి కథలు' చెప్పకు అంటారు' అని మాస్టారు కథ ముగించారు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655.

సరైన అక్షరాలు రాయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన జంతువుల పేర్లను ఆంగ్లంలో ఏమంటారో పక్కనే ఉన్న గళ్లల్లో రాయండి. క్లూ ఆధారంగానే రాయాలి మరి.



నేను గీసిన బొమ్మ

ఎన్. నాగమ్మ,
5వ తరగతి,
దిగువ సాంబయ్య పాళెం,
తొట్టంబేడు మండలం,
తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఎన్నికల బాండ్లతో రహస్య వ్యాపారాలు !

- సుప్రీం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అధికారంలో వున్నవారితో రహస్యంగా వ్యాపారం చేసేందుకు సంపన్నులు ఎలక్టోరల్ బాండ్లను ఉపయోగించుకునే అవకాశం వుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పాలక రాజకీయ పార్టీలకు అనుకూలంగా లేదా అజ్ఞాతంగా క్విడ్ ప్రో కో లోకి ప్రవేశించేందుకు గానూ రెగ్యులర్ బ్యాంకింగ్ మార్గం ద్వారా ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసేందుకు వీలుందని రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం పేర్కొంది. ధ్రువీకరించిన ఖాతాలు కలిగిన వ్యక్తులను ప్రభావవంతమైన సంస్థలు రహస్యంగా ఏర్పాటుచేసుకునే అవకాశాలు వున్నాయని తెలిపింది.

"ఉదాహరణకు 'ఎ' అనే వ్యక్తి రూ.100 కోట్లు విలువ చేసే ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశారు. 'బి' కోసం ఏర్పాటు చేయబడిన వ్యక్తే 'ఎ'. ఎందుకంటే 'ఎ' కి నిర్ధారించబడిన కెవైసి అకౌంట్ వుంది. రాజీకయ పార్టీకి విరాళమిచ్చేది 'బి'. కోటి రూపాయలు చొప్పున వంద కోట్లను కొనుగోలు చేసేందుకు 'బి'కి వందమంది వ్యక్తులు వుండవచ్చు కూడా." అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి ఆయన నేతృత్వం వహిస్తున్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని సవాలు చేస్తూ మొదటి రోజు జరిగిన విచారణలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ప్రసంగిస్తూ, 'ఇటువంటి విషయాల్లో భారతీయుడి మనసు చాలా తెలివిగా వుండగలదు, అనేక రకాలుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మేం నియంత్రిస్తాం.' అని అన్నారు. కెవైసి ఖాతాదారుల ద్వారా బాండ్లు కొనుగోలు చేయడంతో అసలు విరాళమిచ్చే వ్యక్తి వివరాలు అజ్ఞాతంగా వుంచబడుతున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆచరణాత్మక రాజకీయాల్లో ఆ విరాళమిచ్చే వ్యక్తి అనేక మార్గాల్లో తన విరాళం గురించి రాజకీయ పార్టీకి తెలియజేయవచ్చన్నారు. ఇక్కడ విరాళమిచ్చే వారు ఎవరో తెలియకుండా వుంటున్నది ప్రజలకే కానీ రాజకీయ పార్టీకి కాదని చంద్రచూడ్ అన్నారు.

ప్రతిపక్షాల దాతలకు ఉపయోగం

పాలక పార్టీ నుంచి వచ్చే పర్యవసానాలకు భయపడకుండా ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వాలనుకునేవారికి ఈ అజ్ఞాతమనేది ఉపయోగపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. 'మీరు దాత పేరు వెల్లడించినట్టైతే, మీరు ఒక రాజకీయ పార్టీకి విరాళమిచ్చారని ఇతర రాజకీయ పార్టీలు కూడా తెలుసుకుంటాయని భావించాల్సి వుంటుంది. ఒకవేళ అధికారంలో లేని పార్టీకి మీరు విరాళమిచ్చారనుకుందాం, ఆ దాతకు ఆ రాష్ట్రంలో వ్యాపారం వుందనుకుందాం, ఆ దాత పేరు అందరికీ తెలిసిపోతుంది. అక్కడ లాజిక్ వుంది. ఈ లాజిక్ చెల్లుబాటు అవుతుందా లేదా అన్నది మనం నిర్ణయించుకోవాల్సి వుంది." అని అన్నారు.

విరాళాల్లో 90శాతం పాలక పార్టీలకే

పిటిషనర్ల తరపున వాదనలు ప్రారంభించిన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీకి ఇచ్చే విరాళాల గురించి తెలుసుకోవడమనేది ప్రాథమిక హక్కని పేర్కొన్నారు. ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైన ముడుపులని ఆయన వ్యాఖ్యానించారు. ఇవి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తాయన్నారు. విరాళాల్లో 90శాతానికి పైగా పాలక పార్టీలకే వస్తున్నాయన్నారు. ఇప్పటికే జరిగిన లేదా జరగాల్సిన పనుల కోసం ఉద్దేశించబడినవని ఆయన వాదించారు.

మణిపూర్‌లో తాజా హింసాకాండ

- పోలీస్ అధికారి మృతి

ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండకు ముగింపు కనుచూపు మేర కనిపించడం లేదు. తాజాగా జరిగిన హింసాకాండలో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారు. భారత్–మయన్మార్ సరిహద్దు పట్టణం మోరేలో ఒక పాఠశాల మైదానాన్ని శుభ్రపరిచే పనిని పర్యవేక్షిస్తూ ఉండగా.. సబ్–డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఒ) చింగ్తం ఆనంద్‌కుమార్‌పై దుండగులు కాల్పులు జరిపారు. దీంతో ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మరణించారు. రాష్ట్ర పోలీసులు, సరిహద్దు భద్రతా దళం సంయుక్తంగా హెలిప్యాడ్ నిర్మాణం కోసం పాఠశాల మైదానాన్ని శుభ్రం చేస్తుండగా ఈ దారుణం జరిగిందని అధికారులు చెప్పారు. మోరేలో భారీగా మోహరించిన భద్రతా సిబ్బందిని ఉపసంహరించాలని కోరుతూ కొన్ని రోజుల నుంచి ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ ఘటనపై మణిపూర్ కేబినెట్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. ఎస్‌డిపిఒపై కాల్పులు జరిపిన సాయుధులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తెలిపారు. మరణించిన పోలీసు అధికారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించడానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. నిందితుల్ని పట్టుకునేందుకు మోరే, పరిసర ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్‌కు బలగాలను ఆదేశించింది.

పాలకుల తప్పిదాల వల్లే కుంగిన కాళేశ్వరం

- కొల్లాపూర్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించాలి. కేంద్రంలో బిజెపికి బిఆర్ఎస్, ఎంఐఎం అండగా ఉంటూ మతతత్వ విధానాలకు ఆజ్యం పోస్తున్నాయి.. పాలకుల తప్పిదాల వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగింది.. సిఎం కెసిఆర్ కుటుంబం ఒకవైపు.. ప్రజలు ఒకవైపు ఉన్నారు.. దోచుకున్నదాన్నంతా కాంగ్రెస్ అధికారంలోకొచ్చాక కక్కిస్తాం..' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో మంగళవారం డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన పాలమూరు ప్రజాపోరు సభ జరిగింది. ఈ సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి, అమ్మ సోనియమ్మకు రాష్ట్ర ప్రజలు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామిక వాదులు గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ధరణి తెచ్చి ప్రభుత్వ భూములంటినీ కొల్లగొడు తున్నారని, బిఆర్ఎస్, బిజెపి కలిసి రాష్ట్రంలో లక్ష కోట్లు దోచుకున్నాయని ఆరోపించారు.

కాంగ్రెస్ హయాంలోనే జూరాల, సింగూర్, శ్రీశైలం, నాగార్జునసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు భూములను పంచితే బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని గుంజుకుంటోందన్నారు. రెవెన్యూ, ఇసుక, మందు శాఖల ద్వారా వచ్చే కోట్ల రూపాయలు కెటిఆర్ కుటుంబానికి పోతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు.

ఎంపిలో 3,832 నామినేషన్లు

ఇండోర్ : 230 మంది సభ్యుల మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న జరగనున్న ఎన్నికల కోసం మొత్తం 3,832 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అక్టోబర్ 21న నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైందని ఎన్నికల ప్రధాన అధికారి అనుపమ్ రాజన్ తెలిపారు. నామినేషన్ల దాఖలుకు గడువు అక్టోబర్ 30 సోమవారంతో ముగిసింది. సోమవారం వరకు 3,832 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 4,359 నామినేషన్లు వచ్చాయని తెలిపారు.నామినేషన్ పత్రాల దాఖలు చివరి రోజున 2,489 మంది అభ్యర్థులు 2,811 నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారి తెలిపారు. అక్టోబర్ 31వ తేదీ మంగళవారం నామినేషన్ పత్రాల పరిశీలన జరిపామని, అభ్యర్థులు నవంబర్ 2వ తేదీ వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చని తెలిపారు.

వేలూరు సమీపంలో వోల్వో బస్సు బోల్తా

- ఏడు మందికి గాయాలు
- ముగ్గురికి సీరియస్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

హైదరాబాద్ నుంచి పాండిచ్చేరి వెళుతున్న ప్రయివేటు వోల్వో బస్సు తమిళనాడు రాష్ట్రం వేలూరు సమీపంలో మంగళవారం రాత్రి 9.30 గంటలకు పాలూరు క్రాస్ వద్ద బోల్తా పడింది. ఈ ఘటనలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో పరిస్థితి విషయంగా ఉన్న ముగ్గురిని 108లో వేలూరు సిఎంసికి తరలించారు. మిగిలిన వారికి చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వేలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

108లో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

అక్టోబర్ 31 వేడుకల రోజు కాదు : తరిగామి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో అక్టోబర్ 31 వేడుకలకు రోజు కాదని సిపిఎం నాయకులు మహ్మద్ యూసుఫ్ తరిగామి స్పష్టం చేశారు. జమ్ముకాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా చేశారని, సివిల్ సెక్రటేరియట్ నుంచి జెండాను తొలగించారని.. ఇలాంటి పనులు చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోకుండా అక్టోబర్ 31ని ఐక్యతా దినోత్సవంగా ప్రకటించిందని తరిగామి విమర్శించారు. జమ్ముకాశ్మీర్‌లో సామాన్య ప్రజలకు అభివృద్ధి, ఉద్యోగాలు, జీవనోపాధి ఎక్కడా.. అని తరిగామి ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ రాష్ట్రాన్ని విడదీసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా డౌన్‌గ్రేడ్ చేస్తే.. ఇది వేడుక ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం త్వరలో జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని పార్లమెంట్‌లో హామీ ఇచ్చిందని తరిగామి గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత ఏ రాష్ట్రాన్ని కూడా కేంద్ర పాలిత ప్రాంతంగా తగ్గించలేదని, ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతాలుగా ఉన్నవి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నాయని తరిగామి తెలిపారు. జమ్ము, కాశ్మీర్, లఢఖ్ ప్రజలను అవమానించిన బిజెపి వేడుకలు జరుపుకోవడం శోచనీయమని విమర్శించారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం

- 'అమృత్ మహోత్సవ్' ముగింపులో మోడీ
- మైరా భారత్ పోర్టల్ ప్రారంభం

న్యూఢిల్లీ : దేశానికి స్వాతంత్య్రం వచ్చి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతుందని, అప్పటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేయాలని ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధనకు ప్రతి భారతీయుడి సహకారం ముఖ్యమని మోడీ తెలిపారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాల వేడుక 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ముగింపు సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 'మేరా యువ (ఎంవై) భారత్' అనే పోర్టల్‌ను మోడీ ప్రారంభించారు.

యువత కోసం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. యువత దీనితో సాధ్యమైనంత వరకూ కనెక్ట్ కావాలని, దేశంలో కొత్త శక్తిని నింపాలని కోరారు. 21వ శతాబ్దంలో దేశ నిర్మాణంలో మై భారత్ కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. 'మాటీ మేరా దేశ్' ప్రచారానికి కూడా మంగళవారం ముగింపు పలికారు. ఈ ప్రచారంలో భాగంగా దేశంలో వివిధ ప్రాంతాల నుంచి మట్టిని సేకరించారు. ఈ మట్టిని ఉపయోగించి నిర్మించనున్న 'అమృత వాటిక' అనే స్మారక ఉద్యానవనానికి మోడీ శంకుస్థాపన చేశారు. ఇండియా గేట్ పక్కన నిర్మించబడుతున్న ఈ ఉద్యానవనానికి 12 వేల చదరపు మీటర్ల స్థలం కేటాయించారు. వచ్చే నాలుగు నెలల్లో దీనిని పూర్తి చేయనున్నారు.

కార్తి భారీ విరాళం

కోలీవుడ్ హీరో కార్తి తన అభిమానుల కోసం భారి విరాళాన్ని మంగళవారం ప్రకటించారు. ఆయన నటించిన 25వ చిత్రం 'జపాన్' ఈనెల 10న విడుదల కానుంది. టీజర్ విడుదలైన రోజు నుంచి కార్తి అభిమానులు 25 రోజుల పాటు ప్రతిరోజూ వెయ్యిమందికి అన్నదానం చేస్తున్నారు. 'జపాన్' నిర్మాత ఎస్.ఆర్ ప్రభు, దర్శకుడు రాజు మురుగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకుగాను, జపాన్ సినిమా ఎక్కువ రోజులు గుర్తిండేలాగా కార్తీ అన్నదాన కార్యక్రమానికి రూ.1.25 కోట్లు విరాళంగా మంగళవారం ప్రకటించారు. దీంతో అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తూ టపాసులు పేల్చారు.

దేశ సినీ రాజధానిగా హైదరాబాద్ నాగార్జున

'ఇప్పుడు రోజురోజుకూ టెక్నికల్‌గా ఎన్నో మార్పులు వస్తున్నాయి. 1974లో అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించాం. నెలకు ఒక షూటింగ్ జరిగితే చాలనుకున్నాం. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో రకాల పరిణామాలు వచ్చాయి. హైదరాబాద్ అనేది సినిమాకు పరిశ్రమకు రాజధానిలా మారనుంది. తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, కార్యదర్శి జయేష్ రంజన్ ఎంతో సహకరిస్తున్నారు. గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్ వంటి వారి గురించి తెలుసుకోవాలంటే ఇక్కడకు రండి. మా అన్నపూర్ణ కాలేజ్‌లోనూ కోర్సులున్నాయి' అని సినీ హీరో నాగార్జున అన్నారు. ఇండియా జాయ్, ఫ్లయింగ్ మౌంటెయిన్ కాన్సెప్ట్స్ సమర్పణలో సినిమాటిక్ ఎక్స్ పో కార్యక్రమం హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. సినీ రంగానికి చెందిన 24 శాఖలకు చెందిన సరికొత్త సాంకేతికతను అందరికీ తెలియజేసే పరిచయ వేదికగా సినిమాటిక్ ఎక్స్ పో నిలిచింది. ఈ ఏడాది జరిగిన సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ డిజైనింగ్, వి.ఎఫ్.ఎక్స్, స్పెషల్ ఎఫెక్ట్స్ రంగాలకు చెందిన సరికొత్త టెక్నాలజీని పరిచయం చేశారు. ముఖ్యఅతిథులుగా హీరో నాగార్జున, దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీస్, కామర్స్, ఐటీ డిపార్ట్‌మెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సినిమాటికా ఎక్స్ పో ఫౌండర్, తెలుగు సినిమాటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.జి.విందా, రోటో మేకర్ ఫౌండర్ మైక్ తదితరులు పాల్గొన్నారు.

హిందీలో 'బేబీ'

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'బేబీ' సినిమా రీమేక్‌గా బాలీవుడ్‌లోకి వెళుతోంది. హిందీ వెర్షన్‌కి కూడా తెలుగులో తెరకెక్కించిన సాయి రాజేష్ దర్శకత్వం వహించనున్నారు. ఈ రీమేక్‌లో బాబీ డియోల్ కుమారుడు ఆర్యమాన్ హీరోగా పరిచయం అవుతున్నాడు. హీరోయిన్‌గా కూడా కొత్త అమ్మాయినే తీసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రముఖ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్‌తో కలసి సాయి రాజేష్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. త్వరలోనే రీమేక్‌కి సంబంధించిన ప్రకటన వెలువడనుంది.

రజనీలో విలనిజం చూపిస్తా..

లోకేశ్ కనగరాజ్ రజనీ కాంబోలో 'తలైవా 171' చిత్రం రాబోతుందని తెలిసిందే. తాజాగా ఈ చిత్రం గురించి లోకేశ్ ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను అందించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రజినీకాంత్‌లోని విలనిజం అంటే తనకు చాలా ఇష్టమని, నెక్స్ట్ సినిమాలో తలైవాలోని నెగెటివ్ షేడ్స్‌ను మరోసారి చూపించబోతున్నానని చెప్పాడు. 'రోబో సినిమా తర్వాత తలైవా 171లో తలైవా విలనిజాన్ని ఎలివేట్ చేయబోతున్నా. అంతేకాదు రజినీకాంత్ పాత్రకు చాలా షేడ్స్ ఉన్నాయి. స్క్రిప్ట్ డిమాండ్ మేరకు తలైవా 171 చిత్రంలో రజనీలోని మరో కోణాన్ని పూర్తిగా ఆవిష్కరింబోతున్నాను. ఇది నా కెరీర్‌లోనే ఉత్తమ కథ' అంటున్నారు. ఈ కామెంట్స్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ తెరకెక్కిస్తోండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

పాకిస్తాన్‌కు ఊరట

- బంగ్లాదేశ్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు
- ఆరో ఓటమితో సెమీస్ రేసునుంచి బంగ్లా నిష్క్రమణ

కోల్‌కతా: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో పాకిస్తాన్ జట్టుకు ఊరట లభించింది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓడిన పాకిస్తాన్ జట్టు మంగళవారం బంగ్లాదేశ్‌పై గెలిచి ఊపిరి పీల్చుకుంది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టును పాకిస్తాన్ బౌలర్లు కట్టడి చేశారు. దీంతో బంగ్లా జట్టు 45.1ఓవర్లలో 204పరుగులకు ఆలౌటైంది. ఆ లక్ష్యాన్ని పాకిస్తాన్ జట్టు 32.3ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 205పరుగులు చేసి గెలిచింది. ఛేదనలో భాగంగా పాక్ ఓపెనర్లు ఫకర్ జమాన్ (81; 74బంతుల్లో, 3ఫోర్లు, 7సిక్సర్లు), అబ్దుల్లా షఫీక్ (68; 69బంతుల్లో, 9ఫోర్లు, 2సిక్సర్లు) రాణించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 128పరుగులు జతచేశారు. ఆ కెప్టెన్ బాబర్ అజమ్(9) నిరాశపరిచినా.. రిజ్వాన్(26), ఇఫ్తికార్ (17) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ 5వ స్థానానికి ఎగబాకింది. ప్రపంచకప్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌కు ఇది మూడో గెలుపు.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను ఓపెనర్ లిట్టన్ దాస్ (45; 64 బంతుల్లో 6 ఫోర్లు), మహ్మదుల్లా (56; 79బంతుల్లో 6 ఫోర్లు, సిక్సర్), షకీబ్ అల్ హసన్ (43; 64 బంతుల్లో 4 ఫోర్లు) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. మెహది హసన్ మిరాజ్(25) పరుగులు చేశాడు. తాంజిద్ హసన్(0), నజ్ముల్ హొస్సేన్ శాంటో(4), ముష్ఫికర్ రహీమ్(5), తౌహిద్(7), ముస్తికర్ రెహ్మాన్(3) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, మహ్మద్ వసీమ్‌కు మూడేసి, హారిస్ రవూఫ్‌కు రెండు, ఉసామా మీర్, ఇఫ్తికార్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫకర్ జమాన్‌కు లభించింది.

షాహిద్ అఫ్రిది రికార్డు
పాక్ తరఫున వేగంగా 100వికెట్లు

ఈడెన్ గార్డెన్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ యువ పేసర్ షహీన్ షా అఫ్రిది ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. బంగ్లాదేశ్‌పై మూడు వికెట్లతో సత్తా చాటిన షాహీన్ అఫ్రిది పాకిస్తాన్ తరఫున వన్డేల్లో వేగంగా 100 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. షాహీన్ కేవలం 50 ఇన్నింగ్స్‌లో 100 వికెట్లను తీసాడు. ఈ క్రమంలో స్లయిన్ ముస్తాక్(53 ఇన్నింగ్స్)లో 100 వికెట్లు రికార్డును బ్రేక్ చేశాడు. అలాగే టెస్టుల్లో 105 వికెట్లు, టి20ల్లో 64వికెట్లు తీసాడు. అలాగే వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ తరఫున వేగంగా 32 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గానూ నిలిచాడు. ఈ రికార్డు ఇంతకుముందు రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ (30 వికెట్లు) ఆ రికార్డును బ్రేక్ చేశాడు.

వన్డే ప్రపంచకప్‌లో నేడు..
న్యూజిలాండ్ × దక్షిణాఫ్రికా
(వేదిక: పూణే, మ.2.00గం॥లకు)

స్కోర్‌బోర్డు..

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: తంజిద్ హసన్ (ఎల్‌బి)షాహిన్ అఫ్రదిి 0, లింటన్ దాస్ (సి)అఘా సల్మాన్ (బి)ఇఫ్తికార్ అహ్మద్ 45, శాంటో (సి)ఉస్మా మీర్ (బి)షాహిన్ అఫ్రిది 4, ముస్తఫిజుర్ రహీమ్ (సి)రిజ్వాన్ (బి)హరీస్ రవూఫ్ 5, మహ్మదుల్లా (బి)షాహిన్ అఫ్రిది 56, షకీబ్ (సి)అఘా సల్మాన్ (బి)రవూఫ్ 43, తౌహిద్ హృదయ్ (సి)ఇఫ్తికార్ (బి)ఉస్మా మీర్ 7, మెహిదీ హసన్ (బి)మహ్మద్ వాసిం జూనియర్ 25, తస్కిన్ అహ్మద్ (బి)మహ్మద్ వాసిం జూనియర్ 6, ముస్తాఫిజుర్ (బి)మహ్మద్ వాసిం జూనియర్ 3, షోరిఫుల్ ఇస్లామ్ (నాటౌట్) 1, అదనం 9. (45.1ఓవర్లలో ఆలౌట్) 204పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/6, 3/23, 4/102, 5/130, 6/140, 7/185, 8/200, 9/201, 10/204 **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 9-1-23-3, ఇఫ్తికార్ అహ్మద్ 10-0-44-1, హరీస్ రవూఫ్ 8-0-36-2, మహ్మద్ వాసిం జూనియర్ 8.1-1-31-3, ఉస్మా మీర్ 10-0-66-1.

పాకిస్తాన్ ఇన్నింగ్స్: అబ్దుల్లా షఫీక్ (ఎల్‌బి)మెహిదీ హసన్ 68, ఫకర్ జమాన్ (సి)తౌహిద్ హిండోయ్ (బి)మెహిదీ హసన్ 81, బాబర్ అజమ్ (సి)మహ్మదుల్లా (బి)మెహిదీ హసన్ మిరాజ్ 9, రిజ్వాన్ (నాటౌట్) 26, ఇఫ్తికార్ అహ్మద్ (నాటౌట్) 17, అదనం 4. (32.3ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 205పరుగులు. **వికెట్ల పతనం:** 1/128, 2/160, 3/169 **బౌలింగ్:** తస్కిన్ అహ్మద్ 6-1-30-0, షోరిఫుల్ ఇస్లామ్ 4-1-25-0, మెహిదీ హసన్ 9-0-60-3, ముస్తాఫిజుర్ 7-0-47-0, షకీబ్-అల్-హసన్ 5.3-0-30-0, నజ్ముల్ 1-0-5-0

2034 ఫిఫా ప్రపంచకప్‌కు సౌదీ అరేబియా ఆతిథ్యం?

రోమ్: అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య(ఫిఫా) ఆతిథ్య హక్కులు మరోదఫా ఆసియా ఖండానికి చెందిన మరో దేశానికి దక్కనున్నాయి. 2034 ఆతిథ్య హక్కులకోసం బిడ్‌లను దాఖలు చేసేందుకు అక్టోబర్ 31 ఆఖరు తేదీ కాగా.. ఆసియా ఖండానికి చెందిన ఒక్క సౌదీ అరేబియా బిడ్‌ను దాఖలు చేసింది. మంగళవారం 2034 ఫిఫా ఆతిథ్యంకోసం బిడ్ వేసే ప్రక్రియ తాము వైదొలుగుతున్నట్లు ఆస్ట్రేలియా ఫుట్‌బాల్ సమాఖ్య మంగళవారం ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ క్రీడను విస్తరించాలనే ఉద్దేశ్యంతోనే ఆస్ట్రేలియా దూరంగా నిలిచినట్లు సమాచారం. ఇక 2030 ఫిఫా ప్రపంచకప్‌ను మొరాకో, స్పెయిన్, పోర్చుగల్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 2022 ఫిఫా ప్రపంచకప్‌కు ఆసియా ఖండానికి చెందిన కతార్ ఆతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే.

పాయింట్ల పట్టిక

వ.స.	దేశం	ఆ	గె	ఓ	పా	నె.ర.
1.	భారత్	6	6	0	12	+1.40
2.	దక్షిణాఫ్రికా	6	5	1	10	+2.02
3.	న్యూజిలాండ్	6	4	2	8	+1.23
4.	ఆస్ట్రేలియా	6	4	2	8	+0.97
5.	పాకిస్తాన్	7	3	4	6	-0.02
7.	శ్రీలంక	5	2	3	4	-0.20
6.	ఆఫ్ఘనిస్తాన్	5	2	3	4	-0.96
10.	నెదర్లాండ్స్	6	2	4	4	-1.27
9.	బంగ్లాదేశ్	7	1	6	2	-1.44
8.	ఇంగ్లండ్	6	1	5	2	-1.65

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర:నెట్‌రన్‌రెట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68